

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

No: KNL/3`78(D)/2026`2028

సంపుటి : 14 | సంచిక : 141 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 21-05-2026 | పేజీలు :12 | వెల :03/-


## మహా నిర్లక్ష్యం

-సౌర విద్యుదుత్పత్తి' ప్రాజెక్టు



## చంద్రయాన్-3 మరో సంచలనం

విక్రమ్ ల్యాండర్ కీలక ఆవిష్కరణ



ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 మిషన్ మరో కీలక శాస్త్రీయ ఆవిష్కరణకు దారితీసింది. విక్రమ్ ల్యాండర్ చేసిన చిన్న 'హాప్ ఎక్స్‌పెరిమెంట్' చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంత ఉపరితలం గురించి కొత్త వివరాలను బయటపెట్టింది. ఈ ప్రయోగంలో ల్యాండర్ సుమారు 40 నుంచి 50 సెంటీమీటర్లు పైకి ఎగిరి, కొద్దిదూరం పక్కకు వెళ్లి మళ్లీ సాఫ్ట్‌గా ల్యాండ్ అయింది. ఈ ప్రయోగం వల్ల చంద్రుడి ఉపరితలంపై ఉన్న పై పొర తొలగిపోయి, లోపలి మట్టిని చంద్ర సర్ఫేస్ థర్మోఫిజికల్ ఎక్స్‌పెరిమెంట్ పరికరం పరిశీలించే అవకాశం లభించింది.

# తాటి ముంజలు తిన్న సీఎం చంద్రబాబు దంపతులు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి గ్రామీణ జీవనశైలికి, సామాన్య ప్రజలకు తాము ఎంత దగ్గరో నిరూపించే ఒక అరుదైన క్షణాన్ని పంచుకున్నారు. బుధవారం సీఎం దంపతులు కుప్పంకు బయలుదేరారు. గ్రామీణ ప్రజల కష్టం, వారి జీవన విధానం, సహజసిద్ధమైన ఆహారాల ప్రాధాన్యం గురించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం దంపతులు చూపిన ఈ నిరాడంబరత, అప్యాయతలను అక్కడున్న స్థానికులు ఎంతో ప్రశంసించారు.





రహదారి పక్కన తాటి ముంజలు అమ్ముతున్న ఒక పేద కార్మికుడి వద్ద సీఎం దంపతుల వాహనం ఆగింది. వారు స్వయంగా వాహనం దిగి, ఆ కార్మికుడి వద్ద తాటి ముంజలను కొనుగోలు చేయడమే కాకుండా, ఆయనతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ విషయాన్ని సీఎం తన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'కల్తీ లేదు... కార్బైడ్ లేదు.. పురుగు మందుల గోల లేదు.. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.తాటి ముంజలు అమ్మే వ్యక్తి కుటుంబ పరిస్థితులు, వ్యాపారం, యోగక్షేమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దకు వచ్చి సాదాసీదాగా మాట్లాడటంతో ఆ కార్మికుడు ఆనందంలో మునిగిపోయాడు.

## సర్'కు సిద్ధం



రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపడతామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తాం.ఒక్క నిజమైన ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగించకుండా కఠిన ధ్రువీకరణ చేపడతామని చెప్పారు. బుధవారం అమరావతి సచివాలయంలో ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

## ఐటీలోనూ లూటీ



ఆరోగ్య శాఖలో అవినీతి అంతా ఇంతా కాదు. మందుల కొనుగోళ్లు.. వైద్య పరికరాల కొనుగోళ్లు.. బిల్లుల చెల్లింపులు.. చివరికి టెండర్ ప్రక్రియలోనూ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. గతంలో కేంద్ర సర్వీస్‌లో ఉన్న ఢిల్లీ డీల్స్ అధికారి ఐటీ శాఖలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో అక్కడ కొన్ని ఐటీ కంపెనీలతో సత్సంబంధాలు ఏర్పడ్డాయి. ఏపీలోనూ కొంత కాలం ఐటీ శాఖలో విధులు నిర్వహించారు. ఏ శాఖకు వెళ్లినా అస్మదీయ ఐటీ కంపెనీలను తీసుకువచ్చి కీలకమైన ఐటీ బాధ్యతలు అప్పగించడం, తద్వారా కొంత వెనకేసుకోవడం ఆయనకు మామూలైంది. ఆరోగ్య శాఖకు వచ్చినప్పటి నుంచీ ఇదే పనిలో ఉన్నారు. అస్మదీయ కంపెనీలకు టెండర్లు దక్కేలా అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు.ఆరోగ్య శాఖలో అవినీతి అంతా ఇంతా కాదు. మందుల కొనుగోళ్లు.. వైద్య పరికరాల కొనుగోళ్లు.. బిల్లుల చెల్లింపులు.. చివరికి టెండర్ ప్రక్రియలోనూ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా 'ఢిల్లీ డీల్స్' అధికారి అవినీతి దాహానికి అడ్డూఅదుపు లేకుండా పోతోంది.

## 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

ఇటీవల వచ్చిన ఫలితాలు కొంతమేరకు నన్ను సంతృప్తి పరిచాయి. వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తేనే విద్యా శాఖ మంత్రిగా నాకు సంతృప్తి. అభ్యసన ఫలితాలపై అందరూ దృష్టి పెట్టాలి. అప్పుడే విద్యా మంత్రిగా నాకు సంతృప్తి.. విద్యార్థులను సొంత పిల్లలుగా భావించండి. ప్రభుత్వ బడులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి. డీఈవోలు, ఏపీసీల సమావేశంలో లోకేశ్.



మీరు తీసుకునే ప్రతి నిర్ణయం పిల్లలకు మేలు చేయాలి. ప్రభుత్వ బడుల్లో ఉన్న విద్యార్థులను మీ సొంత పిల్లలుగా భావించి నిర్ణయాలు తీసుకోండి' అని మంత్రి లోకేశ్ డీఈవోలకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ బడులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని, పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించేలా బోధన ఉండాలని స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో జిల్లాల విద్యాశాఖ అధికారులు, సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్లు, పాఠశాల విద్యా శాఖ ఆర్జేడీలు, ఇతర అధికారులతో నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు.'మనం తీసుకునే నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి.

భవిష్యత్తు లక్ష్యంగా మన నిర్ణయాలు ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా బడి మానేసిన(డ్రాపౌట్) విద్యార్థులు లక్ష మంది ఉన్నారు. పాఠశాలల్లో చేరనివారు కూడా ఉన్నారు. వారందరినీ బడుల్లోకి తీసుకురావడంపై దృష్టిపెట్టాలి. గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ) కార్యక్రమాన్ని ఉద్యమంలా అమలు చేయాలి. విద్యార్థుల ఫేక్ వివరాలు పెట్టొద్దు.

## విభజిత న్యాయం



తీర్పులు ఎలా ఉన్నప్పటికీ, వివిధ కేసుల విచారణ సందర్భంలో న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలు ఎంతో ఉన్నతంగా, ఆదర్శప్రాయంగా ఉంటాయి. రాజ్యాంగం, పౌరహక్కులు, జెయిలూ బెయిలూ ఇత్యాది విషయాల్లో తీర్పులు ఎలా ఉన్నప్పటికీ, వివిధ కేసుల విచారణ సందర్భంలో న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలు ఎంతో ఉన్నతంగా, ఆదర్శప్రాయంగా ఉంటాయి. రాజ్యాంగం, పౌరహక్కులు, జెయిలూ బెయిలూ ఇత్యాది విషయాల్లో వారి వ్యాఖ్యలు మనసు పొరల్లోంచి వచ్చివుండవచ్చునేమో కానీ, తీర్పుల్లో ప్రతిఫలిస్తాయని చెప్పలేం. ఊపావంటి దుర్మార్గమైన చట్టాల విషయంలో సర్వోన్నత న్యాయమూర్తుల మాటలు సామాన్యుడిని సైతం పులకింపచేస్తాయి. కొన్ని కేసుల్లో అప్పుడప్పుడు కాస్తంత దూకుడుగా, ప్రభుత్వం వాదనలను వీటో చేస్తూ నిందితులకు బెయిల్ మంజూరు చేసినప్పుడు అంతిమంగా న్యాయం నిలుస్తోంది, గెలుస్తోందన్న సంతోషం దక్కుతూంటుంది. మే 18న సయ్యద్ ఇఫ్తికార్ అద్రాబీ కేసులో ఐదేళ్ళుగా ఏ విచారణా లేకుండా జైల్లో మగ్గిపోతున్న అతడికి 'బెయిల్ నియమం.. జైలు మినహాయింపు' అనే ప్రాథమిక న్యాయ సూత్రాన్ని కోర్టు వర్తింపచేసింది. న్యాయసూత్రాన్ని కోర్టు వర్తింపచేసింది.

## ఇక యాప్‌లో ఎరువులు

ఎరువుల అమ్మకాల్లో అక్రమాలకు చెక్ పెట్టడానికి ప్రభుత్వం డిజిటల్ విధానం అమల్లోకి తెస్తోంది. అక్రమ తరలింపు, వ్యవసాయేతర వినియోగం, బ్లాక్ మార్కెటింగ్, అవసరానికి మించి కొనుగోళ్లను నియంత్రించే లక్ష్యంతో అక్రమాల కట్టడికి కొత్తగా డిజిటల్ విధానంఎరువుల అమ్మకాల్లో అక్రమాలకు చెక్ పెట్టడానికి ప్రభుత్వం డిజిటల్ విధానం అమల్లోకి తెస్తోంది. అక్రమ తరలింపు, వ్యవసాయేతర వినియోగం, బ్లాక్ మార్కెటింగ్, అవసరానికి మించి కొనుగోళ్లను నియంత్రించే లక్ష్యంతో యాప్‌ను రూపొందించింది. కౌలురైతులతో సహా అసలైన సాగుదారులకు రాయితీ ఎరువులను అందించడానికి, ఎరువుల వినియోగాన్ని సమర్ధవంతంగా పర్యవేక్షించడానికి ఈ డిజిటల్ వ్యవస్థను వ్యవసాయశాఖ తెచ్చింది.

## సి-క్యాంప్ ఏరియాలో ముమ్మరంగా ట్రాఫిక్ నివారణ చర్యలు: సిమెంట్ బ్లాకులకు రంగులు వేయించిన సి.ఐ.





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలైన సి-క్యాంప్ పరిసరాల్లో వాహనదారుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణే ధ్యేయంగా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కర్నూలు సి-క్యాంప్ పరిధిలోని వాల్‌మార్ట్ మరియు రైతుబజార్ ప్రాంతాల్లో రహదారి మధ్యలో ఉన్న సిమెంట్ డివైడర్ బ్లాకులకు బుధవారం ట్రాఫిక్ సి.ఐ. ఆధ్వర్యంలో సిబ్బంది ముమ్మరంగా రంగులు (పెయింటింగ్) వేయించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సి.ఐ. మాట్లాడుతూ.. రాత్రి వేళల్లో మరియు మలుపుల వద్ద వాహనదారులకు డివైడర్లు సరిగ్గా కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహనదారులకు రోడ్డుపై స్పష్టమైన విజిబిలిటీ (కనిపించేలా) కల్పించేందుకు, ప్రమాదాల నివారణకే ఈ రంగులు వేయించే కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈ సిమెంట్ బ్లాకులకు రేడియం/స్పష్టమైన రంగులు వేయడం ద్వారా దూర ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులకు కూడా డివైడర్లు స్పష్టంగా కనిపిస్తాయని, తద్వారా సురక్షిత ప్రయాణానికి వీలుంటుందని తెలిపారు. రద్దీగా ఉండే రైతుబజార్, వాల్‌మార్ట్ కూడళ్లలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మితిమీరిన వేగంతో ప్రయాణించవద్దని ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. ప్రమాదాల రహిత కర్నూలు నగరంగా మార్చేందుకు వాహనదారులు, ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఎండ తాపానికి కొండచిలువ సైతం చల్లదనాన్ని కోరుకుంది

**దొర్నిపాడు -మే 20 పల్లె వెలుగు న్యూస్**



అగ్నిగుండంలా భగభగ మండే సూర్యతాపానికి మనసులు పశుపక్షాదులే కాదు,విషసర్పమైన కొండచిలువ సైతంఎండ వేడి తాపానికి తాళలేక ఏ పుట్టలోనో తొర్రలోనే దాకోకుండాకాలువకు ఏర్పాటుచేసిన నీటి తూములో చేరిచల్లదనాన్ని కోరుకుంది, ఈ దృశ్యం గేదెలు మేపేందుకు వెళ్లిన పశువుల కాపరుల కంటపడింది ఎండ వేడి తీవ్రతకు ఇండ్ల నుండి బయటకు రాకుండా ఇండ్లకే పరిమితమైన ప్రజలు కొండచిలువ నుచూసి అయ్యో పాపం వేడికి తాళలేక పొలాలకునీరు పెట్టుకునేందుకు ఏర్పాటుచేసిన తూము భాగం బొంగు లోచేరిందని అనుకుంటున్నారు,ఈ దృశ్యం దొర్నిపాడు మండలంలోని అర్జు నాపురం గ్రామ పొలాలకు నీరు పారించుకునేందుకు కేసీ కెనాల్ మెయిన్ కాలువ నుండి పక్కకు ఏర్పాటుచేసిన కాలువ తూములో కొండ చిలువను చూసి మనుషులే కాదు సర్పాలు సైతం ఎండ తాపానికి భయపడాల్సిందేనని ప్రజలు అంటున్నారు.

## చదరంగ భీష్మ

**పల్లె వెలుగు**

మన దేశంలో చెస్ అనగానే విశ్వనాథన్ ఆనంద్, కోనేరు హంపి తదితర క్రీడాకారుల పేర్లు గుర్తుకు వస్తాయి. కానీ డెబ్బై ఏళ్ల క్రితమే దేశంలో చెస్‌కు బలమైన పునాదులు పడ్డాయి. ఇందుకు తెలుగువాడైన దర్భా వెంకయ్య విశేష కృషి చేశారు. 1955లో తొలిసారి జాతీయ స్థాయి చెస్ పోటీలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరులో జరిగాయి. అంతకు ముందు వివిధ ప్రాంతాల్లో ప్రాంతీయ స్థాయి చెస్ పోటీలు జరిగేవి. ఏలూరులో జరిగిన జాతీయ స్థాయి చెస్ పోటీల్లో రామచంద్ర సప్రేతో పాటు దర్భా వెంకయ్య కూడా పాల్గొని విశేషంగా రాణించారు. ఇద్దరు హోరాహోరీగా తలబడి సంయుక్త విజేతలుగా నిలిచారు. అయితే రామచంద్రకు మాత్రం గుర్తింపు వచ్చింది. ఆయన జీవిత చరిత్ర ఇండియన్ చెస్ హిస్టరీ పేరుతో బయటకు వచ్చింది. తర్వాత కాలంలో వెంకయ్యకు ఇతర దేశాల్లో ఆడటానికి అవకాశం వచ్చింది. అయితే ఆర్థిక భారం కారణంగా ఆయన విదేశాలకు వెళ్లలేకపోయారు.

## బక్రీద్ పండుగ రోజున ఉన్న ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ను వాయిదా వేయాలని ఆల్ మెవా, ఏపీ డిమాండ్

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ & గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ మరియు ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ వారు జారీ చేసిన అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌లో 28.05.2026 (గురువారం) నాడు కొన్ని పరీక్షలు నిర్వహించాలని షెడ్యూల్ చేయడం జరిగింది. అయితే ఆ రోజు ముస్లిం సమాజానికి అత్యంత ముఖ్యమైన పండుగ బక్రీద్ (ఈద్-ఉల్-అజా) ఉన్నది. 28.05.2026న షెడ్యూల్ చేసిన 10 వ తరగతి ఇంగ్లీష్ పరీక్షను, ఇంటర్మీడియట్ పరీక్షలను బక్రీద్ పండుగ తర్వాత సముచితమైన తేదీకి వాయిదా వేయాలని, ఏపీ విద్యా శాఖను ఆల్ మేవా ఏపీ మర్యాదపూర్వకంగా కోరుతోంది. ఈ చిన్న సర్దుబాటు ద్వారా విద్యార్థులు తమ మతపరమైన మరియు విద్యా బాధ్యతలను శాంతియుతంగా నిర్వర్తించే అవకాశం లభిస్తుంది. ఈ సమస్యను పరిష్కరించి, మైనారిటీ విద్యార్థుల భావోద్వేగాలను గౌరవించి తగిన చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ పాషా మరియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్. ఎం.డి. అబులైస్, జిల్లా ట్రెజరర్ ఖాసిం లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కి, ఆంధ్రప్రదేశ్ సెకండరీ ఎగ్జామినేషన్ ఎడ్యుకేషన్ బోర్డు డైరెక్టర్‌కు, ఇంటర్మీడియట్ బోర్డు కు, ఇదివరకే ఈ విషయమై మెయిల్ ద్వారా లేఖ రాసి అభ్యర్థించామని అన్నారు. "బక్రీద్ ముస్లిం సమాజానికి ఆధ్యాత్మికంగా, సామాజికంగా చాలా ముఖ్యమైన పండుగ. ఈ రోజు ఈద్ నమాజ్ మరియు కుటుంబ బాధ్యతలు తప్పనిసరి. ఈ పరీక్ష తేదీని మార్చకపోతే ముస్లిం విద్యార్థులు మతపరమైన బాధ్యతలు మరియు విద్యా అవసరాలు రెండింటి మధ్య తీవ్రమైన సంఘర్షణను ఎదుర్కొంటారు. ఇది వారికి మానసిక ఒత్తిడి మరియు ఇబ్బందులను కలిగిస్తుంది" అని నాయకులు తెలిపారు. 28.05.2026న షెడ్యూల్ చేసిన పరీక్షలను బక్రీద్ పండుగ తర్వాత సముచితమైన తేదీకి వాయిదా వేయాలని కోరారు.

## మే 31న నంద్యాలలో 'సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన' 10వ వార్షికోత్సవ మహాసభ

**సీమ హక్కుల సాధనకై ప్రజలు, మేధావులు కదిలిరావాలని పిలుపు.**

**రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



రాయలసీమ సాగునీటి హక్కుల సాధనే ధ్యేయంగా, ప్రజా చైతన్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ నెల మే 31న నంద్యాలలో సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 10వ వార్షికోత్సవ మహాసభను నిర్వహించనున్నట్లు రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రకటించింది. బుధవారం నంద్యాలలోని సమితి కార్యాలయంలో ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమితి కార్యవర్గ సభ్యులు ఈ మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.
ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ.. 2016 మే 31న సుమారు 30,000 మంది ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని నిర్వహించిన 'సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన' ఉద్యమం ఒక చరిత్ర సృష్టించిందని గుర్తుచేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టానికి దశాబ్దం (10 ఏళ్లు) పూర్తయినప్పటికీ, రాయలసీమకు జరగాల్సిన న్యాయం ఇంకా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభ కేవలం ఒక వేడుక కాదు, సీమ ఆత్మగౌరవ గర్జన అని, హక్కుల సాధనకై సాగే మరో సంకల్ప ఘడియ అని స్పష్టం చేశారు. బచావత్ ట్రిబ్యునల్ మరియు ఏపీ పునర్విభజన చట్టం-2014 ప్రకారం రాయలసీమలోని 90 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమిలో.. 22 లక్షల ఎకరాలకు సాగునీటి హక్కులు ఉన్నాయి. కానీ, పాలకుల నిర్లక్ష్యం, అసంపూర్ణ ప్రాజెక్టుల వల్ల నేడు కేవలం 8 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుతడి పంటలు, ఉద్యానవన పంటలకు మద్దతు ధరలు లేకపోవడంతో సీమ వ్యవసాయం తిరోగమన దిశలో పడిపోయిందనీ.. పాలనా, అభివృద్ధి వికేంద్రీకరణను నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ ప్రాంతం మరింత వెనుకకు నెట్టబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం గడిచినా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, హైకోర్టు ఏర్పాటు, కడప ఉక్కు కర్మాగారం, అనంతపురం ఏ ఐ ఐ ఎం ఎస్, సీడ్ & హార్టికల్చర్ హబ్‌లు, జాతీయ స్థాయి విద్యా-వైద్య సంస్థలు, పరిశ్రమలు మరియు ఉపాధి అవకాశాలు ఇప్పటికీ కేవలం హామీలుగానే మిగిలిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, రాయలసీమ ప్రజల ఆశలు, ఆకాంక్షలను గట్టిగా వినిపించడానికి, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించడానికి ఈ మహాసభ వేదిక కానుందని సమితి నాయకులు తెలిపారు. మే 31న చాబోలు మెట్ట దగ్గర ఎ ఎస్ ఆర్ కళ్యాణ మండపం నందు జరిగే ఈ మహాసభకు రాయలసీమ వ్యాప్తంగా ఉన్న రైతులు, యువత, మేధావులు, ప్రజా సంఘాలు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు ఏరువ రామచంద్రారెడ్డి, పట్నం రాముడు, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, భాస్కర్ రెడ్డి, రాఘవేంద్ర గౌడ్, మనోజ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## చిన్నటేకూరులో ప్రకృతి వ్యవసాయం, పీఎండీఎస్ విధానాల పరిశీలన: కలెక్టర్ డా. ఏ. సిరి, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామ పరిధిలోని పొలాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, పీఎండీఎస్ విధానం ద్వారా చేపట్టిన పంటల సాగును బుధవారం జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి సంయుక్తంగా పరిశీలించారు. గ్రామానికి చెందిన మోహన్ అనే రైతు పొలాన్ని సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే అక్కడ సాగువుతున్న పంటల వివరాలను, విత్తన పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు స్వయంగా రైతు పొలంలో పీఎండీఎస్ (ముందస్తు రుతుపవనాల పొడి విత్తన సాగు) విత్తనాలను చల్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ.. వర్షాలు పడటానికి ముందే భూమిని సిద్ధం చేసుకుని పీఎండీఎస్ పద్ధతిలో విత్తనాలు చల్లడం ద్వారా తొలి వర్షాలకే పంటలు త్వరగా మొలకెత్తి, రైతులకు మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, పెట్టుబడి ఖర్చులను ఆదా చేసే ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రతి ఒక్క రైతు అలవర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. సాంప్రదాయ పద్ధతులతో పాటు శాస్త్ర సాంకేతికతను జోడించి చేసే ప్రకృతి వ్యవసాయం భూసారాన్ని కాపాడటమే కాకుండా, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. మోహన్ లాంటి ఆదర్శ రైతు గడపను స్ఫూర్తిగా తీసుకుని మండలంలోని ఇతర రైతులు కూడా ఈ పద్ధతుల వైపు మళ్లాలని, ప్రభుత్వం తరఫున ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు పూర్తి ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఏపీ మంత్రి టీజీ భరత్‌పై అనుచిత వ్యాఖ్యలు:

## వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థరెడ్డిపై కేసు నమోదు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మరియు వారి కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో నిరాధారమైన, అవమానకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిపై కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మంత్రి స్వయంగా ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. వివాదం నేపథ్యం.. ఫిర్యాదు వివరాలు: మంత్రి టీజీ భరత్ ఫిర్యాదు ప్రకారం... ఈ నెల 14వ తేదీన యూట్యూబ్‌తో పాటు వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్స్‌లో ఒక వీడియో వైరల్ అయింది. కర్నూలు కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడిన బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, మంత్రి భరత్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒక ఫార్మా కంపెనీ నుండి రూ. 45 కోట్ల మేర అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని, ఆ డబ్బుల వసూళ్లతో సంబంధం ఉన్న అమాయకులను మంత్రి వేధిస్తున్నారంటూ బైరెడ్డి ఆరోపించారు. అంతేకాకుండా, మంత్రి భరత్‌కు వందల ఎకరాల అక్రమ ఆస్తులు, భూములు ఉన్నాయని, ఆయనకు సొంత ఆస్తుల వివరాలే తెలియనంతగా అక్రమ సంపాదన ఉందంటూ వ్యంగ్యంగా మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల ముందు కోట్లాది రూపాయల అక్రమ డబ్బు సంచులతో తానేమీ రాజకీయాల్లోకి రాలేదని, మంత్రి భరత్ ఫ్యాక్షన్ రాజకీయాలు, హింసను ప్రోత్సహిస్తున్నారంటూ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని మంత్రి వివరించారు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా..ఈ వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమైనవని మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి, సమాజంలో భయాందోళనలు, ద్వేషాన్ని రేకెత్తించి ప్రజా శాంతికి విఘాతం కలిగించాలనే ఉద్దేశంతోనే ఈ తప్పుడు ప్రచారాన్ని సోషల్ మీడియాలో వైరల్ చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సదరు వివాదాస్పద వీడియోను సోషల్ మీడియా నుండి తొలగించేలా చర్యలు తీసుకోవాలని, నిందితుడిపై కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ పెన్‌డ్రైవ్, వీడియో ట్రాన్స్‌క్రిప్ట్‌ను పోలీసులకు అందజేశారు. పోలీసుల దర్యాప్తు ప్రారంభం: మంత్రి ఫిర్యాదును స్వీకరించిన కర్నూలు త్రీ టౌన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఆశా లత, మే 19 రాత్రి 9 గంటలకు కేసు నమోదు చేశారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డిపై భారతీయ న్యాయ సంహిత 2023 చట్టం కింద క్రిమినల్ బెదిరింపులు, ఉద్దేశపూర్వక అవమానం, పరువు నష్టం మరియు ప్రజల్లో అలజడి సృష్టించేందుకు ప్రయత్నించడం వంటి పలు సెక్షన్ల (351(2), 352, 353(2), 356(1), 356(2) కింద కేసు (జతీ.చీశీ. 147/2026) నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

# డ్రాపు తొలగింపు పై రైతుల అభ్యంతరం





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 20 :**

తెలుగు గంగ ప్రధాన కాలువలో డ్రాపును తొలగించడం పట్ల రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు గంగ కాలువకు సంబంధించి నాలుగు ఐదు బ్లాకుల మధ్యన 5 అడుగుల ఎత్తులో చాలా సంవత్సరాల క్రితం డ్రాప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల ఆ ప్రాంతంలో ఉన్న బ్రాహ్మణ చెరువుకు నీళ్లు పుష్కలంగా పారుతూ ఉంటాయి. బ్రాహ్మణ చెరువు కింద దాదాపు 200 ఎకరాల ఆయకట్టు భూములకు నీళ్లు పారుతూ ఉంటాయి. కాలువలో 500 క్యూసెక్కుల సామర్థ్యం ఉన్నప్పుడు కూడా చెరువుకు నీళ్లు పారుతాయని రైతులు పేర్కొంటున్నారు. తెలుగు గంగ అధికారులు ఉన్నఫలంగా కాలువలో ఉన్న డ్రాపును తొలగించడంలో అర్థం లేదని రైతులు వాపోతున్నారు. రైతులతో ఏమాత్రం సంప్రదించకుండా అధికారులు డ్రాప్ ను ఎందుకు తొలగించారని బ్రాహ్మణ చెరువు నీటి సంఘం అధ్యక్షుడు పాల శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. డ్రాప్ ను తొలగించడం వల్ల భవిష్యత్తులో బ్రాహ్మణ చెరువుకు తెలుగు గంగ కాలువద్వారా నీటిని నింపుకునే అవకాశాన్ని రైతులు కోల్పోతారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రాపును పునరుద్ధరించాలని పాలశంకర్ తెలుగు గంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. రైతు ప్రయోజనాల కోసమే ఎస్ ఈ శంకర్ రెడ్డి రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కాలువలో ఉన్న డ్రాపులను తొలగించడం జరుగుతుందని తెలుగు గంగ సూపరిన్ టెండెంట్ ఇంజనీర్ శంకర్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాకాలంలో నీటి ప్రభావం అధికమైనపుడు, కాలువలో డ్రాపులు ఉండటం వల్ల , తెలుగు గంగ ప్రధాన కాలువలకు గండ్లు పడే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రాపులను తొలగించడం జరుగుతూ ఉందని అన్నారు. నీటిపారుదల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా ప్రాంతాలలో ఉన్న డిస్ట్రిబ్యూటరీల వద్ద ప్రత్యేకంగా బెడ్లను ఏర్పాటు చేస్తామని, దీనివల్ల రైతులకు ప్రయోజనాలు చేకూర్తాయని ఎస్ ఈ శంకర్ రెడ్డి వివరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ ఉచితమే






**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 20 :**

మీ పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ఎలాంటి అడ్మిషన్ ఫీజులు ఉండవు. పిల్లలను ఉచితంగానే చేర్చుకుంటాం. యూనిఫామ్ కు ప్రైవేట్ పాఠశాలల మాదిరిగా ఎలాంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. యూనిఫాం కూడా ఉచితంగానే ఇస్తాం! పుస్తకాలకు ఎలాంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేదు. పుస్తకాలు కూడా ఉచితంగానే ఇస్తాం! పాఠశాలల్లో పిల్లలకు మధ్యాహ్న భోజనం పథకం కింద రుచికరమైన పోషకాలతో కూడిన భోజనాన్ని అందిస్తాం. ఇందుకు కూడా ఎలాంటి డబ్బు మాకు చెల్లించాల్సిన అవసరం లేదు. దయచేసి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి! అంటూ అధికారులు గ్రామాలలో పర్యటించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపడుతూ ఉన్నారు. బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం రామాపురం, పార్నపల్లి, లింగాపురం, పెద్దదేవలాపురం, కడమల కాల్వ గ్రామాలలో అధికారులు తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. రామాపురం గ్రామంలో తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంఈఓ యశోద తదితరులు పాల్గొని బడి ఈడు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు సంజీవుడు సిఆర్పి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పార్నపల్లి గ్రామంలో ఎంపీడీవో గాయత్రి ఎంఈఓ మోహన్ రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆబుదూర్ రాఫీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, గ్రామస్తులు పిల్లల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు ఉన్నాయని, తల్లిదండ్రులు ఈ విషయంలో ఎలాంటి అపోహలకు పోకుండా పిల్లలను పాఠశాలల్లో చేర్పించి, వారి భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే పునాది అన్న విషయాన్ని గుర్తించి, విద్యాభివృద్ధిలో పాలుపంచుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ లలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ : జూన్ -30**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**


పత్రికా ప్రకటన

కర్నూలు నగరంలోని ప్రభుత్వ జిల్లా స్థాయి శిక్షణా సంస్థ / ప్రభుత్వ ఐటీఐ లలో మొదటి విడత అడ్మిషన్ల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సహాయ సంచాలకులు (శిక్షణ) ఆర్. కృష్ణమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు జూన్ 30, 2026 లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముఖ్యమైన వివరాలు: వెబ్‌సైట్: అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. సర్టిఫికేట్ వెరిఫికేషన్: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లను ఏదైనా ఒక ప్రభుత్వ ఐటీఐకి తీసుకెళ్లి ఖచ్చితంగా వెరిఫికేషన్ చేయించుకోవాలి. అలా చేయించని వారు కౌన్సిలింగ్‌కు అనర్హులు. కౌన్సిలింగ్ తేదీలు: జూన్ 30 లోపు దరఖాస్తు చేసుకుని, సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు జూలై 8, 2026 నుండి జూలై 15, 2026 వరకు కర్నూలు బి.తాండ్రపాడులోని ప్రభుత్వ ఐటీఐ నందు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే వారు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో రావాల్సి ఉంటుంది. అభ్యర్థులకు ఎలాంటి విడిగా కాల్ లెటర్స్ పంపబడవు. అందుబాటులో ఉన్న కోర్సులు: కర్నూలు నందు కింది ట్రేడ్‌లలో అడ్మిషన్లు కల్పిస్తారు: ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మోటార్ మెకానిక్, స్టెనోగ్రఫీ ఇంగ్లీష్ మహిళా విద్యార్థినులకు ప్రత్యేకంగా సీవింగ్ టెక్నాలజీ (టైలరింగ్) ఇతర పూర్తి వివరాల కోసం కర్నూలులోని ప్రభుత్వ ఆఫీస్ లేదా బి.తాండ్రపాడులోని ప్రభుత్వ ఐటీఐ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

# తేనీటి తరంగాలు

**పల్లె వెలుగు :**



టీ జన జీవితాన్ని శాసిస్తుంది ఉదయం టీతోనే మొదలౌతుంది. సాయంత్రం టీతోనే సేద తీరుతుంది ఇంటి మర్యాదకుటీ ప్రతీకగా నిలుస్తుందికొత్త స్నేహాలకు స్వాగతం ఉన్న స్నేహాల బలోపేతానికి వారధి టీ పచ్చని తోటల్లో చిగురించి ప్రతి ఇంట కమ్మని సువాసనలు వెదజల్లే అమృతం టీటీకి కుల మత బేధాలు పేద ధనిక తారతమ్యాలు లేవు. సామాజిక సమరసతకు సారథి టీ చిన్న గ్లాసైన పింగాణికప్పైన టీ పంచేహాయి ఒకటే టీ ఇచ్చే ఉత్సాహం ఒకటేటీ ఒంటరి తనానికి తోడుగానిలిచే స్నేహితుడు టీ స్నేహితుల ముచ్చట్లలో మునిగిపోయే సాక్షికి ప్రతీక తేనీటి తరంగాలు ఆలోచన తరంగాలకు నూతన జీవన తరంగాలకు సృజన విశ్లేషణకు ఆయువు పట్టై ఆలోచనల ప్రవాహానికి ఒక ఊతం ఇస్తుంది. అలసిన మేనికి టీ ఒక సంజీవనిగా పనిచేస్తుంది టీ అల్లం ముక్కల ఘాటుతో యాలకుల గుబాళింపులో చక్కని పాలతో చిక్కని రంగుతో ప్రతి గుటక్కలో కొత్త లోకాన్ని చూపిస్తుంది. ప్రపంచాన్ని అంతటిని ఒకతాటిపైకితెస్తుంది. ప్రజా సంబంధాల వారధి అన్ని వర్గాల ఆత్మ బంధువు టీ టాటా బై బైలకు టీతో ట్రీట్ చేద్దాం. టీ కప్పుతో పగలు సెగలు ప్రతీకారాలు మానుకుందాం. మానవ మనుగడకు పాటు పడుదాం.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కరీంనగర్. ( మే21 అంతర్జాతీయ టీ దినోత్సవం సందర్భంగా )

# అధికంగా యూరియా వాడితే అనర్థాలే

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు -మే 20 :**



రైతులు తమ పొలాల్లో యూరియాను అధికంగా వాడితే అనర్థాలు జరుగుతాయని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలో రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు యూరియాను అధికంగా వినియోగించడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని దీర్ఘకాలిక ఉత్పాదకత తగ్గుతుందని పేర్కొన్నారు. రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడుకోవాలని సూచించారు. అధిక రసాయనాల వాడకం వల్ల పర్యావరణం నేలతల్లి ఆరోగ్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు. పురుగుల మందుల ప్రభావం వల్ల రైతులకు మేలు చేసే వానపాములు మిత్ర పురుగులు కూడా నశిస్తాయని అన్నారు. ప్రస్తుత ఎల్ నైనో అధిక ఉష్ణోగ్రత పరిస్థితుల్లో వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు వేసుకోవాలని, చిరుధాన్యాలు నవధాన్యాలు వేసుకొని అధిక ఆదాయం పొందాలని రైతులకు సూచించారు. 50 శాతం రాయితీతో వ్యవసాయ యంత్రాలు పనిముట్లు రోటవేటర్ల కొరకు ఈ నెల 26వ తేదీ వరకు గడువును పొడిగించడం జరిగిందని రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది ఆయేషా, వెటర్నరీ సిబ్బంది సతీష్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు

# స్వచ్ఛమైన తాగునీటి కోసం వాటర్ ట్యాంక్ శుభ్రత





**హోళగుంద పల్లె వెలుగు - మే 20**

హోలగుంద మండలం సులువాయి గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో గ్రామంలోని వాటర్ ట్యాంక్‌ను ఈరోజు ప్రత్యేకంగా శుభ్రపరిచారు. ఈ కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ట్యాంక్‌లో పేరుకుపోయిన మలినాలు, చెత్తను పూర్తిగా తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. అనంతరం ట్యాంక్‌కు శానిటైజేషన్ నిర్వహించి నీటి నాణ్యత మెరుగుపడేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వాటర్ సప్లై సిబ్బంది పాల్గొని పనులను విజయవంతంగా పూర్తి చేశారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఇలాంటి పరిశుభ్రత కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని పంచాయతీ అధికారులు తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పంచాయతీకి సహకరించాలని కోరారు.

# మద్యం మత్తులో బొలెరో ఢీ -భవన నిర్మాణ కార్మికుడు మృతి

**హోళగుంద పల్లె వెలుగు మే 20**



హొళగుంద మండలం వందవాగిలి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు వడ్డే మద్రిస్వామి (48) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. మద్రిస్వామి బేల్దారి పని నిమిత్తం ఆదోనికి వెళ్లి, పని ముగించుకొని బైక్‌పై స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో ఆదోని మండలం మదిరే సమీపంలోని ఎన్‌డీబీఎల్ ఫ్యాక్టరీ వద్దకు రాగానే, మద్యం మత్తులో ఉన్న బొలెరో డ్రైవర్ సతీష్‌కుమార్ అతి వేగంగా వాహనం నడుపుతూ వచ్చి ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మద్రిస్వామి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోస్టుమార్టం పూర్తి చేసి స్వగ్రామానికి తీసుకెళ్లగా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య నీలమ్మ, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న మద్రిస్వామి మృతి చెందడంతో ఆ కుటుంబం ఆధారంలేక అల్లాడిపోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# దేశవ్యాప్తంగా కెమిస్టుల బంద్ విజయవంతం







**నంద్యాల ప్రతినిధి. మే 20 (పల్లె వెలుగు ) :**

దేశవ్యాప్తంగా కెమిస్టులు మరియు డ్రగ్గిస్టులు పిలుపు మేరకు ఒక రోజు టోకెన్ బంద్ను విజయవంతంగా నిర్వహించినట్లు నంద్యాల జిల్లా రాష్ట్ర కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొబ్బిటి దామోదర్ రెడ్డి,కార్యదర్శి బైసాని రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ మరియు నియంత్రణలేని ఆన్లైన్ మందుల విక్రయాలు, ప్రజారోగ్యంపై వాటి ప్రభావం, అలాగే లక్షలాది చిన్న కెమిస్టుల జీవనోపాధిపై ఏర్పడుతున్న తీవ్రమైన సమస్యలకు వ్యతిరేకంగా ఈ బంద్ నిర్వహించారు.ఏఐఓసిడి మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు, నంద్యాల జిల్లా పరిధిలోని అన్ని కెమిస్టులు మరియు డ్రగ్గిస్టులు తమ దుకాణాలను మూసివేసి ఈ ఉద్యమానికి ఏకగ్రీవ మద్దతు తెలిపారు.బంద్ సందర్భంగా, గౌరవ ప్రధానమంత్రి కి ఉద్దేశించిన వినతిపత్రాన్ని డివిజనల్ కమిషనర్/జిల్లా కలెక్టర్/ ఎస్.డి.ఎం. / తహసీల్దార్ ద్వారా సమర్పించి, ప్రభుత్వం దృష్టికి క్రింది అత్యంత కీలకమైన అంశాలనుతీసుకువెళ్లారు.మందులు సాధారణ వస్తువులు కావని, సరైన ధృవీకరణ లేకుండా ఆన్లైన్ ద్వారా నియంత్రణలేని విక్రయాలు జరగడం ప్రజారోగ్యానికి, రోగుల భద్రతకు మరియు డ్రగ్స్ కాస్మెటిక్స్ చట్టం కింద ఏర్పాటు చేసిన నియంత్రణ వ్యవస్థకు తీవ్రమైన ముప్పుగా మారుతుందని కెమిస్టులు మరియు డ్రగ్గిస్టులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.కోవిడ్ మహమ్మారి సమయంలో దేశవ్యాప్తంగా కెమిస్టులు ముందుండి ప్రజలకు నిరంతరాయంగా మందుల సరఫరా చేసి ఆరోగ్య సేవల్లో కీలక పాత్ర పోషించారని ఔషధ వ్యాపారవర్గాలుగుర్తుచేశాయి.అక్రమ ఆన్లైన్ కార్యకలాపాలపై పలు మార్లు ఆధారాలతో కూడిన వినతులు సమర్పించినప్పటికీ, సంబంధిత అధికారులు ఇప్పటివరకు సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.రోగుల భద్రత, ప్రజారోగ్యం, అలాగే లక్షలాది చిన్న లైసెన్స్ కలిగిన కెమిస్టులు మరియు వారి ఉద్యోగుల రక్షణ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తక్షణ సరిదిద్దే చర్యలు తీసుకోవాలని కెమిస్టుల సంఘం విజ్ఞప్తి చేసింది.జిల్లా / రాష్ట్ర వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా కొనసాగి, కెమిస్టులు మరియు డ్రగ్గిస్టుల నుండి విశేష మద్దతు లభించింది.అసోసియేషన్ తన మానవతా బాధ్యతను నిర్వర్తిస్తూ, అత్యవసర అవసరాలున్న రోగులకు అవసరమైన మరియు అత్యవసర మందులను అందుబాటులో ఉంచిందన్నారు.

# మహిళల సంరక్షణ మా బాధ్యత -జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్





**పాణ్యం మే 20 పల్లె వెలుగు :**

మండలం పరిధిలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం మహిళల సంరక్షణ మా బాధ్యత అనే అంశంపై ముఖ్య అతిథులుగా ఎస్పీ సునీల్ షోరాణ్, నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ మందజావళి ఆల్ఫోన్స్ అవగాహన సదస్సు నిర్వహించారు.నేటి సమాజంలో మహిళల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ లక్ష్యాన్ని ముందే నిర్దేశించుకోవాలని మేము కూడా ఒకప్పుడు మీలాంటి విద్యార్థులమే, జీవితంలో ఏదైనా సాధించాలంటే ఈ వయసులోనే బలమైన సంకల్పం ఉండాలి. అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదు కష్టపడి విజయం సాధించినప్పుడే ఆ విజయానికి విలువ ఉంటుంది అని విద్యార్థులకు స్ఫూర్తి నింపారు.విద్యార్థినులు,మహిళలు జనసంచారం లేని ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లడం మంచిది కాదని సూచించారు.ఆపద సమయంలో మీకు తోడుగా ఉండేందుకు మీ సెల్ ఫోన్ లలో శక్తి యాప్ ను అందరూ డౌన్లోడ్ చేసుకొని నిక్షిప్తం చేసుకోవాలని,ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీస్ సహాయం కోసం 112 నెంబర్‌కు గాని కాల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చునన్నారు.సదస్సులో భాగంగా చేసిన ఒక 'టెస్టింగ్ కాల్' ద్వారా కేవలం 15 నిమిషాల్లోనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తమ స్పందన వేగాన్ని నిరూపించారని ఎస్పీ తెలిపారు.తల్లిదండ్రులు మీపై ఉంచుకున్న ఆశయాలను వమ్ము చేయకుండా, ఉన్నత చదువులు చదివి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ కుమారి ఎం జావళి మాట్లాడుతూ ఆర్థిక స్వావలంబనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని మహిళలు దేనిలోనూ తక్కువ కాదని, ఉన్నత ఆశయాలతో చదివి తమ కాళ్ళపై తాము నిలబడాలన్నారు.ఎప్పుడైతే మహిళలు ఆర్థికంగా స్థిరపడతారో, అప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు.మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్లు సరికొత్త ఎత్తుగడలతో మోసాలకు పాల్పడుతున్నారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా స్థానిక పాణ్యం పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.112 కాల్ ద్వారా ఫిర్యాదు చేసి తక్షణ రక్షణ పొందవచ్చని, సైబర్ హెల్ప్ లైన్ నెంబర్లను కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాణ్యం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి, ఆర్జీయం కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# భక్తుల విశ్వాసానికి నిలయమైన వీరన్న బావి







**70 రోజుల పూడిక తీత పనులు పూర్తి**
**సరైన దారిలోకి ఇబ్బందులు**
**దారి ఏర్పాటు చేయాలన్న భక్తుల కోరిక**

**హోళగుంద పల్లె వెలుగు మే 20**

మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో ఉన్న ప్రసిద్ధ బావి వీరన్న బావిలో గత 70 రోజులుగా కొనసాగిన పూడిక తీత పనులను మంగళవారం నిలిపివేశారు. పురాతన కాలానికి చెందిన ఈ బావి గ్రామస్థులకు ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ప్రతి ఏడాది శ్రావణ మాసంతో పాటు మొహరం పండుగ సమయంలో కూడా ఇక్కడ భారీగా భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహిస్తారు. మొహరం పండుగల సందర్భంగా పీర్లు ఇక్కడే నిమజ్జనం చేయడం ప్రత్యేకతగా భావిస్తారు. దాదాపు 60 మెట్లతో నిర్మితమైన ఈ బావి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రస్తుతం భద్రతా దృష్ట్యా బావిలో కాంక్రీట్ మెట్లు నిర్మించే పనులు కొనసాగుతున్నాయి. పనులు పూర్తయిన అనంతరం ఈరన్న తాతకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే బావికి వెళ్లే దారి సరిగా లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పండుగల సమయంలో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి బావికి వెళ్లే రహదారి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సున్నిపెంట భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు










**రూ.10 కోట్లతో సున్నిపెంటలో రోడ్లు, తాగునీటి అభివృద్ధి పనులు వేగవంతం.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

శ్రీశైలం డ్యామ్ పరిసర ప్రాంతాల అభివృద్ధి, భూముల వినియోగం, ప్రభుత్వ ప్రణాళికలు మరియు ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. మంగళవారం సున్నిపెంటలో రూ.10 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆస్తులన్నీ ప్రజలకే చెందుతాయని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్లు, పాఠశాలలు, డ్రైనేజీలు, ఆసుపత్రులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సున్నిపెంట ప్రాంతంలో మరిన్ని డ్రైనేజీలు, అంతర్గత రహదారుల అవసరం ఉన్నట్లు గుర్తించామని, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అంచనాలు సిద్ధం చేసి, త్వరలోనే పరిపాలనా మంజూరులు పొందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'జలహారతి' కార్యక్రమం సందర్భంగా శ్రీశైలం డ్యామ్ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు, స్థానిక ఎమ్మెల్యే ప్రాంత అభివృద్ధి అవసరాలు, రహదారుల పరిస్థితిని వివరించారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం డ్యామ్ నిర్మాణ చరిత్రను ప్రస్తావిస్తూ, 1963 జూలై 19న డ్యామ్‌కు పునాది పడిందని గుర్తు చేశారు. అప్పట్లో ఈ ప్రాంతం మొత్తం అటవీ శాఖ పరిధిలో ఉండేదని, రిజర్వ్ ఫారెస్ట్ మరియు వైల్డ్‌లైఫ్ శాంక్చురీ నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. అనంతరం డ్యామ్ నిర్మాణ అవసరాల కోసం అటవీ భూమిని డీ-రిజర్వ్ చేసి, 1964 నుంచి 1968 మధ్యకాలంలో సుమారు 1468 ఎకరాలను శ్రీశైలం డ్యామ్ నిర్మాణానికి కేటాయించారని, ప్రస్తుతం ఆ భూములు నీటి పారుదల శాఖ పరిధిలో ఉన్నాయని వివరించారు. ఇటీవల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించిన భూసర్వేలో కొండవాలు ప్రాంతాల్లో భూమి జారిపోవడంతో ప్రస్తుతం 1427 ఎకరాల 24 సెంట్ల భూమి అందుబాటులో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సర్వే ప్రకారం ఈ ప్రాంతంలో ఇళ్లు, వాణిజ్య సముదాయాలు కలిపి మొత్తం 5,824 నిర్మాణాలు ఉండగా, 22 వేలకుపైగా జనాభా నివసిస్తున్నట్లు వెల్లడించారు. డ్యామ్ నిర్మాణం మరియు కాలువల నిర్మాణానికి సుమారు 450 ఎకరాల భూమిని వినియోగించారని తెలిపారు. మిగిలిన భూమిలో ఇరిగేషన్ శాఖ ఉద్యోగుల కోసం వివిధ కేడర్లకు చెందిన సిబ్బందికి సుమారు 2,360 క్వార్టర్స్ నిర్మించారని కలెక్టర్ చెప్పారు. అదనంగా పాఠశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు, ఆసుపత్రి, పోస్టాఫీస్, బ్యాంకులు తదితర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు భూములను కేటాయించారని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన ప్రజలు కూడా ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. సున్నిపెంట ప్రాంత భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలను సేకరించే ప్రక్రియను ప్రజల సౌలభ్యం దృష్ట్యా పొడిగించామని, ఇంకా సమస్యలపై దరఖాస్తులు ఇవ్వని వారికి గురు, శుక్ర, శనివారాల వరకు అదనపు అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిపత్రం, రిటన్ స్టేట్మెంట్‌ను సమగ్రంగా పరిశీలించి క్రోడీకరించి ప్రభుత్వం మరియు గౌరవ న్యాయస్థానానికి పూర్తి స్థాయి నివేదిక సమర్పించనున్నట్లు కలెక్టర్ వివరించారు. గతంలో జారీ చేసిన జీవోలు, రెగ్యులరైజేషన్ విధానాలు, ప్రభుత్వ ఉత్తర్వులను సమగ్రంగా అధ్యయనం చేసి, సున్నిపెంట వాస్తవ్యులకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఉద్యోగులు లేదా రిటైర్డ్ ఉద్యోగులు అనే తేడా లేకుండా, ఎవరైనా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటివరకు 125 ఎకరాల భూమి, సుమారు 2,300 ఇళ్లను సర్వే పరిధిలోకి తీసుకున్నామని, మిగిలిన ప్రాంతాలపై కూడా పూర్తి స్థాయి హోలిస్టిక్ అధ్యయనం చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలు రిటన్ స్టేట్మెంట్ సమర్పించినందుకే వెంటనే ఖాళీ చేయించే పరిస్థితి ఉండదని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఈ ఏడాది రోడ్ల నిర్మాణానికి కేటాయించిన రూ.25 కోట్లలో దాదాపు రూ.10 కోట్లు సున్నిపెంట ప్రాంతానికే మంజూరు కావడం ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ, సున్నిపెంట గ్రామ ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు అందజేస్తున్న నోటీసులను స్వీకరించి, ప్రభుత్వం గతంలో జారీ చేసిన ఇంటి పట్టాలు, సంబంధిత పత్రాలను సమాధానంగా సమర్పించాలని ప్రజలకు సూచించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సున్నిపెంట ప్రజలకు అన్యాయం జరగనివ్వబోమని, గ్రామ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రోడ్లు, త్రాగునీటి సదుపాయాల కోసం రూ.10 కోట్లు మంజూరు చేశామని, త్వరలోనే ఇంటింటికీ కుళాయి ద్వారా ప్రతిరోజూ తాగునీరు అందించేలా చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామంలోని ఎక్కువ భాగం వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందని, మిగిలిన పనులను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. అర్హులైన వారికి పక్కా గృహాలు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ వెంకట శివ, పంచాయతీరాజ్ ఈఈ నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆకాశాన్నంటిన కొబ్బరిబొండాల ధరలు

**రూ. 40 నుంచి 50 వరకు పెంపు**

**కొరతతో మూతపడిన కొన్ని దుకాణాలు**



**తణుకు రూరల్, మే 20 :** వేసవిలో దాహం తీర్చేందుకు, ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఎక్కువగా ఉపయోగించే కొబ్బరి బొండాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. నాలుగు రోజులుగా ఎండలు అధికంగా ఉండడంతో ప్రజలు ఎక్కువగా కొబ్బరి బొండాల నీళ్లు, పలు రకాల పండ్ల రసాల వినియోగం పెరిగింది. ప్రకృతిలో సహజంగా లభించే కొబ్బరి బొండాల ధరలు నెలరోజులుగా పెరగడంతో సామా న్యులు కొనలేని, తాగలేని వస్తువుగా మారిపోయింది. ఈ ఏడాది జనవరిలో కొబ్బరి బొండం ధర రూ.20 ఉన్న ధర ప్రస్తుతం రూ.40 నుంచి రూ.50కు చేరింది. కొబ్బరి బొండం నీళ్ల బాటిల్ సైజును బట్టి ధర రూ.100 నుంచి రూ.130 నుంచి 150 వరకు పెరిగిపోయింది. కొబ్బరి పంట ఎక్కువగా మన రాష్ట్రంలోని కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలతో పాటు తెలంగాణ ఖమ్మ జిల్లాలో ఎక్కువగా వుంటుంది. కొంతకాలంగా విక్రయాలు ఎక్కువగా ఉండడంతో సామాన్యులు కొనలేనంతగా పెరిగిపోయాయి.తగ్గిపోయిన పంట వేసవి కాలంలో కొబ్బరిబొండాల కొరత రావడం చాలా ఇబ్బందులు పడుతున్నామని వ్యాపారులు పేర్కొంటున్నారు. తణుకు కేంద్రంగా తణుకు పరిసర గ్రామాల్లో రహదారుల వెంట బొండాల దుకాణాలు విరివిగా ఏర్పాటు చేసేవారు. ప్రస్తుతం బొండాల కొరతతో చాలావరకు ఈ దుకాణాలు మూతపడి పోయాయు. ఇక్కడి బొండాలను హైదరా బాద్, చెన్నై వంటి ఇతర ప్రాంతాలకు ఎగుమతి కావడంతో మార్చి, ఏప్రిల్ నాటికి పంట తగ్గిపోయిందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం తణుకు పట్టణానికి జంగారెడ్డిగూడెం, సత్తుపల్లి వంటి ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. దీనికి కారణం కొబ్బరి బొండాలు తీసే చెట్టు జీవిత కాలం తగ్గిపోతుందనే అపోహ రైతుల్లో ఎక్కువగా వుంది. దీని వల్ల మన ప్రాంతంలోని కొబ్బరి చెట్ల బొండాలను అమ్మకానికి రైతులు మొగ్గుచూపడం లేదు. ఈమేరకు కొరత ఏర్ప డింది.

# వ్యవసాయ పరికరాలు రాయితీపై పొందేందుకు దరఖాస్తు చేసుకోండి

**- ఏ ఓ విజయ కుమార్ రెడ్డి**

**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( మే 20 ):--**



బేతంచెర్ల మండలం వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు... మే నెల 5 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు రైతులు నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ట్రాక్టర్లు ,మినీ ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, బేలర్లు, టైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ దుక్కు, దమ్ము సెట్లు, రోటవేటర్లు, పవర్ వీడర్లు ,పవర్ టిల్లర్లు, తదితర వ్యవసాయ పనిముట్లు రాయితీతో రైతులకు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. చిన్న, సన్న కారు రైతులు,మహిళా రైతులు, ాజ ,ాు రైతులకు 50 శాతం సబ్సిడీతో మరియు ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీతో ాహీూవీ పథకం కింద వ్యవసాయ యాంత్రీకరణ అందించనున్నట్లు చెప్పారు. వ్యవసాయ భూమి కలిగి లేదా భూమి కలిగిన రైతులు మాత్రమే అర్హులు. 2024-25 సంవత్సరానికి సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలను పొందిన రైతు కుటుంబాలు అనర్హులు, దరఖాస్తు చేసుకున్న రైతులకు లాటరి పద్దతి ద్వారా జాయింట్ కలెక్టర్ గారి సమక్షంలో ఎంపిక చేస్తారు.ఆసక్తి గల రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసులోవాలని ఏవో కోరారు.మరింత సమాచారం కొరకు స్థానిక రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించవలసిందిగా మండల్ వ్యవసాయ అధికారి తెలిపారు.

# వెలుగోడులో సిలిండర్ పేలుడు



**బండిఆత్మకూరు పల్లె వెలుగు -మే 20 :**

వెలుగోడులో బుధవారం మధ్యాహ్నం సిలిండర్ పేలుడు సంభవించింది. వెలుగోడు పట్టణంలోని గండిపేటలో నన్నూరు పుల్లయ్య అనే వ్యక్తికి సంబంధించిన ఇంట్లో సిలిండర్ పేలింది. దీనితో పుల్లయ్య ఇల్లు పూర్తిగా దగ్ధమైపోయింది. వేసవి సెలవులు కావడంతో పుల్లయ్య కుటుంబ సభ్యులు వేరే గ్రామానికి వెళ్లారని తెలిసింది. పుల్లయ్య సమయంలో చేపల వేటకు వెళ్లారని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గ్యాస్ సిలిండర్ పేలిపోయింది. ఆ సమయంలో ఎవరూ లేని కారణంగా ఇలాంటి ప్రాణాలు నష్టం జరగలేదు. అయితే ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో పాటు ఇంట్లోనే సామాను, వస్తువులతో పాటు రెండు మోటార్ సైకిల్ పూర్తిగా కాలిపోయాయి. సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక దళ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేసే ప్రయత్నం చేశారు. సంఘటన స్థలానికి వెలుగోడు పోలీసులు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో పుల్లయ్య కుటుంబానికి 9 లక్షల రూపాయల నష్టం సంభవించింది.

# జగన్ ను కలిసిన వైసిపి నాయకులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 20 :**



బండి ఆత్మకూరు మండలానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు బుధవారం వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో నంద్యాల మాజీ పార్లమెంటు సభ్యుడు పోచ బ్రహ్మానందరెడ్డి తో కలిసి, వైఎస్ఆర్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి లాలి స్వామి, బండి ఆత్మకూరు మండలం జి సి ఎస్ మాజీ కన్వీనర్ ముడిమేల పుల్లారెడ్డి జగన్మోహన్ రెడ్డిని కలిశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా లాలి స్వామిని వైఎస్ఆర్ పార్టీ అధిష్టానం బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా లాలి స్వామి తనకు కార్యదర్శి పదవి ఇచ్చినందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గతంలో కంటే పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని జగన్మోహన్ రెడ్డి తెలిపారని లాలి స్వామి, పుల్లారెడ్డి పేర్కొన్నారు. పార్టీ కోసం అందరూ కష్టపడాలని రాబోవు రోజులలో వైసీపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జగన్మోహన్ రెడ్డి తమతో పేర్కొన్నారని వైసీపీ నాయకులు తెలిపారు.

# నంద్యాల మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ మాయాజాలం






**ఉద్దేశపూర్వకంగానే గోప్యంగానే వార్డుల విభజన జాబితాను ఉంచిన కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి... అన్ని రాజకీయ పార్టీల నేతలు .**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల మున్సిపాలిటీలో వార్డుల విభజన వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది! మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఇష్టారాజ్యంగా, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ అన్ని రాజకీయ పార్టీల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం బహిర్గతం చేయాల్సిన వార్డుల విభజన జాబితాను.. కమిషనర్ ఉద్దేశపూర్వకంగానే గోప్యంగా ఉంచారని రాజకీయ నేతలు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌తో పాటు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ తక్షణమే స్పందించి, సదరు కమిషనర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నంద్యాల మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాయాజాలం స్క్రీన్ ప్లేను తలపిస్తోంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజన ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న 42 వార్డులను 52 వార్డులుగా పెంచుతూ విభజన పూర్తి చేశారు. అయితే, రూల్స్ ప్రకారం విభజన జరిగిన 52 వార్డుల పూర్తి వివరాలను, మ్యాపులను ప్రజల పరిశీలన కోసం ప్రభుత్వ కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ఉంచాలి. కానీ కమిషనర్ శేషన్న మాత్రం ఈ వివరాలను అత్యంత గోప్యంగా ఉంచడం ఇప్పుడు తీవ్ర వివాదానికి దారితీసింది. ఈ నెల 18వ తేదీనే వార్డుల వివరాలను బహిర్గతం చేయాలని రాజకీయ నేతలు కమిషనర్‌ను కోరారు. అయితే బాధ్యతగల స్థానంలో ఉన్న మున్సిపల్ కమిషనర్.. అత్యంత




నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా సమాధానం చెప్పడం గమనార్హం. "ఇలాంటివి కామన్‌గా జరుగుతుంటాయి" అంటూ లైట్ తీసుకోవడంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వార్డుల విభజనలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, అందుకే వివరాలు దాస్తున్నారని వైసిపి నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు, రాజకీయ పార్టీలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారే.. ఇలా ఇష్టారాజ్యంగా వ్యవహరించడంపై రాజకీయ శ్రేణులు మండిపడుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కిన మున్సిపల్ కమీషనర్ బండి శేషన్నపై.. జిల్లా కలెక్టర్, అలాగే మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ రాజకుమారి గనియా తక్షణమే స్పందించి కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రాజకీయ నేతలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## జగన్ ను కలిసిన వైసిపి నాయకులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 20 :**

బండి ఆత్మకూరు మండలానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు బుధవారం వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో నంద్యాల మాజీ పార్లమెంటు సభ్యుడు పోచ బ్రహ్మానందరెడ్డి తో కలిసి, వైఎస్ఆర్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి లాలి స్వామి, బండి ఆత్మకూరు మండలం జి సి ఎస్ మాజీ కన్వీనర్ ముడిమేల పుల్లారెడ్డి జగన్మోహన్ రెడ్డిని కలిశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా లాలి స్వామిని వైఎస్ఆర్ పార్టీ అధిష్టానం బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా లాలి స్వామి తనకు కార్యదర్శి పదవి ఇచ్చినందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గతంలో కంటే పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని జగన్మోహన్ రెడ్డి తెలిపారని లాలి స్వామి, పుల్లారెడ్డి పేర్కొన్నారు. పార్టీ కోసం అందరూ కష్టపడాలని రాబోవు రోజులలో వైసీపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జగన్మోహన్ రెడ్డి తమతో పేర్కొన్నారని వైసీపీ నాయకులు తెలిపారు.

## కోసిగి పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

**నేరాల నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి.**

**పోలీసు స్టేషన్ రికార్డులను పరిశీలించిన జిల్లా ఎస్పీ.**







**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

కోసిగి పోలీసు స్టేషన్ ను కర్నూ లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధ వారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డు లను పరి శీలించారు. పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నింది తుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. ము క్యామైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్ధ వంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేప ట్టాలన్నారు.బాధి తులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయిం చినప్పుడు వారి సమస్య లకు పరి ష్కారం చూపాలన్నారు. సైబర నేరాల పై, మహిళా చట్టాలపై మహిళ లకు ,నూతన చట్టాల పై ప్రజలకు అవ గాహన చేయాలన్నారు. కర్నూలు ఎస్పీ తో పాటు కోసిగి సిఐ మంజునాథ్ , కోసి గి ఎస్సై రమేష్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డోన్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యం -ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి





**అధికారులతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో కీలక ఆదేశాలు**

**పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**సమన్వయంతో ప్రజా సమస్యలను పరిష్కరించాలి**

**పల్లెవెలుగు- డోన్**

డోన్ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలనిడోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశించారు. బుధవారం డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ఆయన ఒక కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డోన్, బేతంచర్ల, ప్యాపిలి మండలాలకు సంబంధించిన ఆర్డీవో ఎమ్మార్వో ఎంపీడివో లతో పాటు నేషనల్ హైవే అథారిటీస్, ఇరిగేషన్, ఫారెస్ట్, రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు, ఇంజినీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టులు, ప్రజా సమస్యలు భవిష్యత్ కార్యాచరణపై ఎమ్మెల్యే అధికారులతో శాఖల వారీగా సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా రైతులు, గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేదిలేదన్నారు .అన్నిశాఖలఅధికారులు ఒకరికొకరు సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశం అనంతరం ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రస్తుత సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకున్నామని, వాటి పరిష్కారానికి ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహులు డిఎస్పి శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై నేరాలు–అవగాహన కార్యక్రమం












**మీ రక్షణ -మా బాధ్యత**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు -మే 20**

ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీలో మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించేందుకు మీ రక్షణ మా బాధ్యత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి మరియు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ భార్గవి బాలికల విద్య ప్రాముఖ్యత, బాల్య వివాహాల నివారణ, లైంగిక వేధింపుల నుండి రక్షణ, భద్రత మరియు చట్టపరమైన అవగాహనపై వివరించారు. కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, మహిళల హక్కులు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాల నివారణపై సమగ్రంగా వివరించారు. అవసరమైతే పోలీస్ స్టేషన్లలో కౌన్సెలింగ్ సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

అత్యవసర సహాయం కోసం 112, మహిళల సహాయ హెల్ప్‌లైన్ 181, మహిళల భద్రత కోసం 1091, బాలల సహాయానికి 1098, సైబర్ మోసాల కోసం 1930 నంబర్లకు వెంటనే సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలికలు విద్య ద్వారా ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత ఫలితాలు సాధిస్తూ అన్ని రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. ఆత్మగౌరవం, అవగాహన, ధైర్యంతో మహిళలు తమ హక్కులను తెలుసుకుని మరింత సురక్షితంగా ముందుకు సాగగలరని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు మరియు మహిళలపై నేరాలను అరికట్టడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎస్పీ, డీఎస్పీ, ఎమ్మిగనూరు రూరల్ సీఐ, టౌన్ ఎస్ఐ, నందవరం ఎస్ఐ, మున్సిపల్ కమిషనర్, ఎమ్మిగనూరు ఎంఆర్వో, రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు, బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్, వీహెచ్‌పీ నాయకులు, మహిళా ప్రతినిధులు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# మహిళల భద్రత మనందరి బాధ్య త కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్







**ఎమ్మిగనూరు వెంకటాపురం కాల నీలో "మీ రక్షణ - మా బాధ్యత" అవగాహన కార్యక్రమం . -మహిళల రక్షణ కోసం "శక్తి యాప్" వినియోగించుకోవాలి. చట్టాలపై అవగాహన పెరిగితేనే నేరాలు తగ్గుతాయి.**

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, మహిళల రక్షణ మరి యు సైబర్ నేరాల పై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీ లో శ్రీ గుంటెప్ప స్వామి దేవాల యం దగ్గర బుధవారం "మీ రక్షణ – మా బాధ్యత" పేరుతో ప్ర త్యేక అవ గాహన కార్యక్రమం నిర్వహిం చినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీమాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. మహిళలు ఎటువంటి వేధింపులు, సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసు లను సంప్రదించాలని సూచించారు. చట్టాలపై అవగాహన పెరిగితేనే నేరాలు తగ్గుతాయని పేర్కొన్నా రు.పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, నిర్భ య చట్టం వంటి పలు చట్టాలు మహిళల రక్షణ కోసం అమల్లో ఉన్నాయని తెలి పారు. పనిప్రదేశాల్లో లేదా సమాజంలో మహిళలపై అఘాయి త్యాలు జరిగిన ప్పుడు వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యా దు చేయాలని కోరారు.మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న "శక్తి యాప్" వంటి ఆధునిక సాంకేతిక సదుపాయా లను మహిళలు వినియోగించుకోవా లని సూచించారు. అత్యవసర పరిస్థి తుల్లో డయల్ 112, 100, 181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగిం చాలని తెలిపారు.ఫిర్యాదుదారుల వివ రాలు గోప్యంగా ఉంచబడతా యని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల భద్రతకు , మహిళల చట్టాల ప్రత్యేక శ్రద్ధ వహించిం దన్నారు.సైబర్ నేరాల పై అప్రమ త్తంగా ఉండాలన్నారు. సమస్యలుంటే పోలీసు లకు చేరవేయాలన్నారు. బాల్యవివా హాలు చేయకూడదన్నారు. ఎమ్మిగనూ డీఎస్పీ భార్గవిమాట్లాడుతూ మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉం డాలని, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ వంటి అం శాలపై అప్రమత్తంగా ఉండా లని సూచించారు. బాల్య వివాహాలు లేదా మహిళలపై వేధింపులు జరి గినా వెంటనే పోలీసులకు సమాచారం అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మి గనూరు మున్సిపల్ కమిషనర్ కె. గంగి రెడ్డి , తహసీల్దార్ శ్రీనివాసులు ఎమ్మి గనూరు రూరల్ సీఐ చిరంజీవి, బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్ నరసింహులు టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ మహేష్ ఎస్సైలు, గ్రామ మరియు వార్డు సచివాలయ మ హిళా పోలీసులు,పోదుపు సంఘాల మ హిళలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# హోర్ముజ్‌ను దాటిన 60 లక్షల బ్యారెళ్ల ముడిచమురు



పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ, పలు చమురు ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధిని విజయవంతంగా దాటి బయటకు వచ్చాయి. సుమారు 60 లక్షల బ్యారెళ్ల ముడి చమురుతో ప్రయాణిస్తున్న పలు ట్యాంకర్లు సురక్షితంగా జలసంధిని దాటినట్లు అంతర్జాతీయ షిప్పింగ్ వర్గాలు వెల్లడించాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ, పలు చమురు ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధిని విజయవంతంగా దాటి బయటకు వచ్చాయి. సుమారు 60 లక్షల బ్యారెళ్ల ముడి చమురుతో ప్రయాణిస్తున్న పలు ట్యాంకర్లు సురక్షితంగా జలసంధిని దాటినట్లు అంతర్జాతీయ షిప్పింగ్ వర్గాలు వెల్లడించాయి. అమెరికా–ఇరాన్ మధ్య యుద్ధం ప్రారంభమైన తర్వాత హోర్ముజ్ ద్వారా ఈ స్థాయిలో రవాణా జరగడం ఇదే తొలిసారి అని సమాచారం తాజాగా హోర్ముజ్‌ను దాటిన ట్యాంకర్లలో సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్ దేశాలకు చెందిన చమురు ఉన్నట్లు సమాచారం. ఈ ట్యాంకర్లు ప్రధానంగా ఆసియా మార్కెట్లకు క్రూడాయిల్‌ను తీసుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈ వార్త రావడంతో అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 2.5 శాతం మేర తగ్గుదల నమోదు చేసింది హోర్ముజ్ ట్రాఫిక్‌పై ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ తీసుకురావొచ్చని ఇటీవల ఇరాన్ సంకేతాలు ఇవ్వడంతో ఆయిల్ మార్కెట్లలో ఆందోళన పెరిగింది. అయితే ప్రస్తుతం ట్యాంకర్లు సురక్షితంగా ప్రయాణించడం కొంతవరకు ఊరట కలిగిస్తోంది. ఇలా చమురు సరఫరాలు అంతరాయం లేకుండా కొనసాగితే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ధరలు స్థిరపడే అవకాశం ఉందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆన్‌లైన్ ఔషధ విక్రయాలపై చిరువ్యాపారుల పోరాటం



**పల్లెవెలుగు మే 20**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మనిషి అవసరాలను సులభతరం చేస్తూ సమస్తాన్ని ఇంటి ముంగిటకే తెచ్చిపెడుతోంది కానీ, ప్రాణాలతో ముడిపడి ఉన్న ఔషధాల విషయంలో మాత్రం ఈ విధానం...ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మనిషి అవసరాలను సులభతరం చేస్తూ సమస్తాన్ని ఇంటి ముంగిటకే తెచ్చిపెడుతోంది కానీ, ప్రాణాలతో ముడిపడి ఉన్న ఔషధాల విషయంలో మాత్రం ఈ విధానం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కేవలం లాభాలే పరమావధిగా సాగుతున్న ఈఫార్మసీల ధాటికి ప్రజారోగ్యం గాలిలో దీపం అవుతోంది. సాధారణ వస్తువుల విక్రయానికి, ప్రాణరక్షక ఔషధాల విక్రయానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని విస్మరించి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు తలుపులు బార్లా తెరవడం విచారకరం. ప్రిస్క్రిప్షన్ల వెరిఫికేషన్ లేకుండానే మందులు సరఫరా అవుతుండటంతో నకిలీ మందులు రోగి చెంతకు చేరే ప్రమాదం పొంచి ఉంది. యువత నిద్రమాత్రలు, ఇతర మత్తు పదార్థాలకు సులభంగా బానిసయ్యే అవకాశం ఉంది. ఇది యువశక్తిని నిర్వీర్యం చేస్తూ జాతి భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతుంది. మరోవైపు, భారీ డిస్కౌంట్ల పేరుతో బహుళజాతి కంపెనీలు సాగిస్తున్న ఈ వ్యాపార పోకడల వల్ల దేశవ్యాప్తంగా ఉన్న 12.40 లక్షలకు పైగా చిరు వ్యాపారుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. చదువురాని పేద రోగులకు ఆన్‌లైన్ ఆర్డర్లు ఒక భారంగా మారుతుంటే, స్థానిక కెమిస్టులు అందించే కౌన్సెలింగ్, భద్రత ఈ విధానంలో మృగ్యమవుతున్నాయి. ప్రమాదకర ధోరణులను నిరసిస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు మే 20న దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్ జరుగనుంది. కేవలం వ్యాపార లాభాల కోసమే కాకుండా,నాణ్యత లేని మందులు సరఫరా అవుతున్న సంఘటనలు వెలుగుచూస్తుండగా, ప్రభుత్వం ఈ ఫార్మసీ విధానాన్ని ప్రోత్సహించడం ప్రజా శ్రేయస్సుకు గొడ్డలిపెట్టు. అత్యవసర మందుల అవసరం ఉన్న రోగులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.ాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగిన ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈఫార్మసీ విధానాన్ని నియంత్రించాలి.

## కాంగ్రెస్ కరువు తీర్చిన విజయ్ -తమిళనాడులో 59 ఏళ్ల తర్వాత మంత్రివర్గంలో చోటు



తమిళనాడులో సీఎం విజయ్ పుణ్యమా అని కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చినట్లే కనిపిస్తోంది. ఆ రాష్ట్రంలో 59 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గంలో చోటు దక్కించుకోనుంది. తమిళనాడులో సీఎం విజయ్ పుణ్యమా అని కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చినట్లే కనిపిస్తోంది. ఆ రాష్ట్రంలో 59 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గంలో చోటు దక్కించుకోనుంది. గురువారం ఏర్పడనున్న క్యాబినెట్‌లో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటు కల్పిస్తూ టీవీకే అధినేత, సీఎం విజయ్ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం ప్రకటించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, పి.విశ్వనాథన్‌లు విజయ్ మంత్రివర్గంలో చేరబోతున్నట్లు వెల్లడించారు. తమిళనాడులో కాంగ్రెస్ పార్టీకి ఇది చారిత్రక సందర్భం అని, 59 ఏళ్ల తర్వాత ప్రభుత్వంలో చేరబోతున్నామని వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా తమ పార్టీ నుంచి మంత్రులుగా చేరనున్న ఎమ్మెల్యేలకు వేణుగోపాల్ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. డీఎంకేతో కలిసి పోటీ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఫలితాల అనంతరం కాంగ్రెస్ పార్టీ.. డీఎంకే కూటమి నుంచి బయటకు వచ్చి టీవీకేతో చేరింది. టీవీకే ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో ఏ పార్టీకీ మెజారిటీ రాలేదు. టీవీకే అత్యధికంగా 107 సీట్లు సాధించింది. అధికారం ఏర్పాటు చేసేందుకు 118 సీట్లు అవసరం. దీంతో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఐయూఎంఎల్, వీసీకే పార్టీలతో కలిసి కూటమిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఏఐఏడీఎంకే తిరుగుబాటు ఎమ్మెల్యేలు కూడా విజయ్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారు. దీంతో విజయ్ ప్రభుత్వం అవిశ్వాసం నెగ్గింది. విజయ్ పార్టీకి మెజారిటీ రాకపోవడం అనుకోకుండా కాంగ్రెస్ పార్టీకి కలిసివచ్చింది. మంత్రివర్గంలో చేరేందుకు అవకాశం కల్పించింది.

## నాటకీయతే నాయకత్వం కాదు మోదీపై రాహుల్ గాంధీ ఫైర్

**రాహుల్‌పై మండిపడ్డ బీజేపీ**



**పల్లెవెలుగు మే 20**

ప్రధాని మోదీ లక్ష్యంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాగ్రెస్ లీడర్ రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. ఇటలీ పర్యటనలో ఉన్న మోదీ.. అక్కడి ప్రధాని జార్జియా మెలోనితో మెలోడి చాక్లెట్లతో రీల్ చేయడాన్ని రాహుల్ గాంధీ తప్పుబట్టారు. ప్రధాని మోదీ లక్ష్యంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాగ్రెస్ లీడర్ రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. ఇటలీ పర్యటనలో ఉన్న మోదీ.. అక్కడి ప్రధాని జార్జియా మెలోనితో మెలోడి చాక్లెట్లతో రీల్ చేయడాన్ని రాహుల్ గాంధీ తప్పుబట్టారు. మోదీది నాటకాలే అని, అది నాయకత్వం కాదని విమర్శించారు. ఇటలీలో మోదీ.. మెలోనికి చాక్లెట్లు గిఫ్టుగా అందించిన సంగతి తెలిసిందే. దీనిపై సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ స్పందించారు. మోదీ, బీజేపీ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. దేశం ఆర్థిక సంక్షోభంలో ఉంటే ప్రధాని మోదీ ఇటలీ వెళ్లి మెలోడి చాక్లెట్లు ఇస్తున్నారని రాహుల్ విమర్శించారు. "దేశాన్ని ఆర్థిక సంక్షోభం చుట్టుముడుతోంది. కానీ, ప్రధాని మోదీ ఇటలీలో టాఫీలు పంచుతున్నారు. దేశంలో యువత, మహిళలు, రైతులు, చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. వాళ్లు ఏడుస్తుంటే ప్రధాని మోదీ మాత్రం విదేశాల్లో నవ్వుతున్నారు. రీల్స్ చేస్తున్నారు. బీజేపీ నేతలు ఇది చూసి చప్పట్లు కొడుతున్నారు. ఇది నాయకత్వం కాదు. నాటకం" అని రాహుల్ విమర్శించారు. అంతకుముందు తన లోక్‌సభ నియోజకవర్గమైన రాయ్‌బరేలిలో జరిగిన ఒక సభలో రాహుల్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలను ద్రోహులుగా అభివర్ణించారు. అయితే, రాహుల్ గాంధీ విమర్శలపై బీజేపీ మండిపడింది. బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ మానసిక స్థిరత్వం కోల్పోతున్నారని విమర్శించారు. మోదీపై, అమిత్ షా పై విమర్శలు చేసినందుకు రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ వ్యాఖ్యలు నియంత మనస్తత్వానికి నిదర్శనం అన్నారు. ఎన్నికల్లో వరుసగా కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుండటంపై రాహుల్ నిరాశ, నిస్పృహలో ఉన్నారని నబిన్ అన్నారు. ప్రధాని మోదీని విమర్శించడమంటే 140 కోట్ల దేశ ప్రజల్ని అవమానించినట్లే అని నబిన్ అభిప్రాయపడ్డారు.

# చెంచులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**ఉప్పునుంతల, - ఎమ్మెల్యే వంశీకృష్ణ**

**మన్ననూర్, మే 20 :**

నియోజకవ ర్గంలో ఇళ్లు లేని నిరుపేద చెం చు కుటుంబాలందరికీ ఇందిర మ్మ గృహ నిర్మాణాలు చేపట్ట నున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వం శీకృష్ణ అన్నారు. మన్ననూరు చెంచు కాలనీలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ నియోజకవ ర్గంలో ఇళ్లు లేని నిరుపేద చెం చు కుటుంబాలందరికీ ఇందిర మ్మ గృహ నిర్మాణాలు చేపట్ట నున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వం శీకృష్ణ అన్నారు. అమ్రాబాద్ మండలంలోని మన్ననూరు చెంచు కాలనీలో ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను బుధవా రం భూమి పూజ చేసి ప్రారంభించారు. పే దల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని, చెంచులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల తొాధ్యక్షుడు ఎం ఏ రహీం, గ్రామ సర్పంచు విస్లావత్ మంజు ల, ఉప సర్పంచు రమణగౌడ్, మాజీ ఎంపీటీసీ దాసరి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు రా జేంద్ర ప్రసాద్, శివ, బాల్‌లింగం, వెంకటయ్య, జూలూరి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రాజా రాం, బాలు, కప్పెర శ్రీను పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ. మండలంలోని పెద్దపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వ ర్రావు తండ్రి లక్ష్మణ్ కొద్ది రోజుల క్రితం మర ణించాడు. బువారం జరిగిన దశదిశ కర్మ కార్య క్రమం ఉన్నందున ఎమ్మెల్యే వంశీకృష్ణ వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షు డు కట్ట అనంతరెడ్డి, మామిళ్లపల్లి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ నరసింహారావు, డిప్యూటీ సర్పంచ్ నరేష్‌యాదవ్, భాస్కర్‌రావు, సుధాకర్ రావు, మధు, నరేందర్‌రావు, శ్రీశైలం, తిరుపత య్యగౌడ్, డీలర్ వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైద్య శిబిరం ప్రారంభం. అమ్రాబాద్, మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో విక్టోరియా రాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని



ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. మహబూబ్‌నగర్ ఎస్‌వీఎస్ వైద్య కళాశాల వైద్య బృందం రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందు లను అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌వీఎస్ కార్డియాలజిస్ట్ డాక్టర్ భరత్నందన్‌రెడ్డి, న్యూరో ఫిజిషియన్ డాక్టర్ సాయి అపూర్వ, అమ్రాబాద్ సర్పంచ్ చిగుళ్ల కోటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వ ర్రావు తండ్రి లక్ష్మణ్ కొద్ది రోజుల క్రితం మర ణించాడు. బువారం జరిగిన దశదిశ కర్మ కార్య క్రమం ఉన్నందున ఎమ్మెల్యే వంశీకృష్ణ వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షు డు కట్ట అనంతరెడ్డి, మామిళ్లపల్లి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ నరసింహారావు, డిప్యూటీ సర్పంచ్ నరేష్‌యాదవ్, భాస్కర్‌రావు, సుధాకర్ రావు, మధు, నరేందర్‌రావు, శ్రీశైలం, తిరుపత య్యగౌడ్, డీలర్ వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైద్య శిబిరం ప్రారంభం. అమ్రాబాద్, మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో విక్టోరియా రాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. మహబూబ్‌నగర్ ఎస్‌వీఎస్ వైద్య కళాశాల వైద్య బృందం రోగులకు వివిధ రకాల పరీక్షలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో విక్టోరియా రాణి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించి ఉచితంగా మందు లను అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌వీఎస్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వ ర్రావు తండ్రి లక్ష్మణ్ కొద్ది రోజుల క్రితం మర ణించాడు. బువారం జరిగిన దశదిశ కర్మ కార్య క్రమం ఉన్నందున ఎమ్మెల్యే వంశీకృష్ణ వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షు డు కట్ట అనంతరెడ్డి, మామిళ్లపల్లి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ నరసింహారావు, డిప్యూటీ సర్పంచ్ నరేష్‌యాదవ్, భాస్కర్‌రావు, సుధాకర్ రావు, మధు, నరేందర్‌రావు, శ్రీశైలం, తిరుపత య్యగౌడ్, డీలర్ వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైద్య శిబిరం ప్రారంభం. అమ్రాబాద్, మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో విక్టోరియా రాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. మహబూబ్‌నగర్ ఎస్‌వీఎస్ వైద్య కళాశాల వైద్య బృందం రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందు లను అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌వీఎస్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఉప సర్పంచ్ రాజారాంగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎంఏ రహీం, కాంగ్రెస్ నాయకులు రాసమల్ల వెంకటయ్య, బాల్‌లింగంగౌడ్, ముక్రంఖాన్, మల్లేష్‌యాదవ్, సురేష్‌గౌడ్, వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల కనీస వేతనాలు పెంచాలి

**-సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్**

**నాగర్‌కర్నూల్ టౌన్, మే 20**

అంగన్వాడీలకు కనీ స వేతనం రూ.26 వేలకు ప్రతీ నెల ఒకటో తేదీన చెల్లించాలని సీఐటీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీ నివాస్ డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు?. అంగన్వాడీలకు కనీ స వేతనం రూ.26 వేలకు ప్రతీ నెల ఒకటో తేదీన చెల్లించాలని సీఐటీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీ నివాస్ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎ మ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా ని ర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిప త్రాన్ని ఎమ్మెల్యే కూచకుళ్ల దామోదర్‌రెడ్డికి అందజేశారు. ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ అంగ న్వాడీలకు బీఎల్ఓ డ్యూటీలు రద్దు చేసి అద నపు పనిభారం మోపొద్దని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్స్ పోస్టులను భర్తీ చే యాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా నాయకులు రామ య్య, పర్వతాలు, మధు, కురుమయ్య, సుల్తాన్, అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, ప్రభావతి, నిర్మల, అలివేల, వెంక టమ్మ, యాదమ్మ, కృష్ణవేణి, నర్మద, భాగ్యలక్ష్మి, లక్ష్మి, పార్వతి, వరలక్ష్మి పాల్గొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యదర్శికి వినతి. అంగన్‌వాడీ టీ చర్లు, హెల్పర్ల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శివ వర్మ డిమాండ్ చేశారు. కొ ల్లాపూర్‌లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పీఏ గణేష్ రెడ్డికి అంగన్‌వాడీ యూ నియన్ నాయకులు కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్ర మంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ఉపా ధ్యక్షురాలు నీరజ, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పెబ్బేటి శంకర్, ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామ కృష్ణ, కొల్లాపూర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు హుస్సే




నమ్మ, నాయకురాళ్లు పుష్పలత, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శివ వర్మ డిమాండ్ చేశారు. కొ ల్లాపూర్‌లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పీఏ గణేష్ రెడ్డికి అంగన్‌వాడీ యూ నియన్ నాయకులు కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్ర మంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ఉపా ధ్యక్షురాలు నీరజ, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పెబ్బేటి శంకర్, ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామ కృష్ణ, కొల్లాపూర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు హుస్సే నమ్మ, నాయకురాళ్లు పుష్పలత,కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శివ వర్మ డిమాండ్ చేశారు. కొ ల్లాపూర్‌లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పీఏ గణేష్ రెడ్డికి అంగన్‌వాడీ యూ నియన్ నాయకులు కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్ర మంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ఉపా ధ్యక్షురాలు నీరజ, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పెబ్బేటి శంకర్, ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామ కృష్ణ, కొల్లాపూర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు హుస్సే నమ్మ, నాయకురాళ్లు పుష్పలత,కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శివ వర్మ డిమాండ్ చేశారు. కొ ల్లాపూర్‌లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పీఏ గణేష్ రెడ్డికి అంగన్‌వాడీ యూ నియన్ నాయకులు కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్ర మంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ఉపా ధ్యక్షురాలు నీరజ, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పెబ్బేటి శంకర్, ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామ కృష్ణ, కొల్లాపూర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు హుస్సే నమ్మ, నాయకురాళ్లు పుష్పలత,కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శివ వర్మ డిమాండ్ చేశారు. కొ ల్లాపూర్‌లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పీఏ గణేష్ రెడ్డికి అంగన్‌వాడీ యూ నియన్ నాయకులు కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్ర మంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ఉపా ధ్యక్షురాలు నీరజ, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పెబ్బేటి శంకర్, ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామ కృష్ణ, కొల్లాపూర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు హుస్సే నమ్మ, నాయకురాళ్లు పుష్పలత,కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శివ వర్మ డిమాండ్ చేశారు. కొ ల్లాపూర్‌లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పీఏ గణేష్ రెడ్డికి అంగన్‌వాడీ యూ నియన్ నాయకులు కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్ర మంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ఉపా ధ్యక్షురాలు నీరజ, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పెబ్బేటి శంకర్, ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామ కృష్ణ, కొల్లాపూర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు హుస్సే నమ్మ, నాయకురాళ్లు పుష్పలత,దేవమ్మ, శ్రీలక్ష్మి, పల్లవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 'కాకతీయ' పార్క్‌పై బీజేపీ అసత్య ప్రచారం

పల్లెవెలుగు మే 20

తెలంగాణ నేల నల్లరేగడి మట్టికి, నాణ్యమైన పత్తి సాగుకు దశాబ్దాల చరిత్ర ఉన్నది. ఒకప్పుడు వరంగల్ నగరం వస్త్ర పరిశ్రమకు నిలయంగా ఉండేది. 1934లో ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ స్థాపించిన ఆజంజాహి మిల్లు దాదాపు 10 వేల మందికి ఉపాధినిస్తూ దక్షిణ భారతదేశంలోనే వస్త్ర ఉత్పత్తికి కేంద్రంగా విరాజిల్లింది. తెలంగాణ నేల నల్లరేగడి మట్టికి, నాణ్యమైన పత్తి సాగుకు దశాబ్దాల చరిత్ర ఉన్నది. ఒకప్పుడు వరంగల్ నగరం వస్త్ర పరిశ్రమకు నిలయంగా ఉండేది. 1934లో ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ స్థాపించిన ఆజంజాహి మిల్లు దాదాపు 10 వేల మందికి ఉపాధినిస్తూ దక్షిణ భారతదేశంలోనే వస్త్ర ఉత్పత్తికి కేంద్రంగా విరాజిల్లింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో జరిగిన నిరంతర నిర్లక్ష్యం వల్ల 1990లో ఈ మిల్లును మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల వేలాది మంది కార్మికులు జీవనోపాధిని కోల్పోయి, పొట్ట చేతపట్టుకొని సూరత్, భివాండి వంటి సుదూర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చింది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో వలస కార్మికులు కీలక పాత్ర పోషించారు.తెలంగాణ సమాచారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టును 1327 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. 2017 అక్టోబర్ 22న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు శంకుస్థాపన జరిగింది. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన టీ-ట్యాప్ (తెలంగాణ టెక్స్‌టైల్ అండ్ అప్పరల్ పాలసీ-2017) ద్వారా మూలధనం, విద్యుత్తు రాయితీ, ఎస్‌జీఎస్ రీయింబర్స్‌మెంట్ వంటి అనేక ప్రోత్సాహకాలు అందించడం వల్ల అంతర్జాతీయ పెట్టుబడిదారులు వరంగల్ వైపు మొగ్గు చూపారు. ఈ పార్క్ ద్వారా దాదాపు రూ.11,586 పెట్టుబడి సామర్థ్యంతో దాదాపు 1.13 లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటయింది. ఇప్పటికే కిటెక్స్ (రూ.1,791.7 కోట్లు), యంగ్‌వన్ (రూ.1,131.6 కోట్లు), గణేశ ఎకోస్పియర్ (రూ.1,009 కోట్లు) వంటి 22 దేశీయ, అంతర్జాతీయ సంస్థలు భారీగా పెట్టుబడులు పెట్టాయి. తెలంగాణ టెక్స్‌టైల్ పాలసీ స్ఫూర్తితో కేంద్రం 2021లో ప్రధాన మంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్ అండ్ అప్పరల్-పీఎం మిత్రా) పథకాన్ని ప్రారంభించి, దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల నుంచి వచ్చిన 18 ప్రతిపాదనలతో ఏడింటిని ఎంపిక చేసింది. వాటిలో ఒకటి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్. తెలంగాణపై కేంద్రం పక్షపాత, వివక్ష ధోరణి చూపింది. పీఎం మిత్రా పథకం కింద ప్రాజెక్టులను గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ అని రెండుగా విభజించారు. గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులకు రూ.500 కోట్లు, బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టుకు రూ.200 కోట్లు పీఎం మిత్రా పథకం కింద కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. కేఎంటీపీ 2017లోనే ప్రారంభమైనందున దీనిని బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా పరిగణించి కేవలం రూ.200 కోట్ల సాయాన్ని మాత్రమే ప్రకటించారు. ఇందులో కూడా విడుదల చేసింది



కేవలం రూ.30 కోట్లు మాత్రమే. పీఎం మిత్రా పథకానికి కొనసాగింపుగా టెక్స్‌టైల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్-టీసీడీపీ తీసుకువచ్చారు. టీసీడీపీ కింద గుజరాత్‌కు 13 ప్రాజెక్టులకు రూ.432 కోట్లు కేటాయించగా, తెలంగాణకు కేవలం 2 ప్రాజెక్టులకు గాను రూ.46 కోట్లు విదిల్చారు. కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను బీజేపీ ఖాతాలో వేసుకుంటూ, కేంద్ర ప్రభుత్వ చొరవగా తప్పుడు ప్రచారం చేస్తున్నది. ఏండ్ల క్రితమే ప్రారంభమ, కిటెక్స్ వంటి సంస్థలు ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్న ఈ పార్క్‌ను 2026లో మళ్లీ ప్రారంభించడానికి ప్రధాని మోదీ రావడంలో రాజకీయ ప్రయోజనాలు తప్ప అభివృద్ధి ఆలోచన కనిపించడంలేదు. కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి కేవలం ప్రచారంపై ఉన్న శ్రద్ధ క్షేత్రస్థాయిలో ఉన్న పత్తి రైతులపై లేకపోవడం ఆందోళనకరం. దేశంలో పత్తి దిగుమతులు 2019-20లో రూ.3,588 కోట్ల నుంచి 2024-25 నాటికి రూ.7,830 కోట్లకు భారీగా పెరిగాయి. విదేశాల నుంచి దిగుమతులను ప్రోత్సహిస్తున్న కేంద్రం, స్వదేశీ రైతుల నుంచి కనీసం 33 శాతం కూడా కొనుగోలు చేయడంలేదు. భారతీయ రైతుల నుంచి పత్తిని సేకరించడంలో కేంద్రం విఫలమవుతున్నది. ఫలితంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నారు. కాకతీయ పార్క్ టెక్స్‌టైల్ అనేది తెలంగాణ రాష్ట్ర దార్శనికత, స్వయంకృషికి నిదర్శనం. బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కష్టపడి నిర్మించిన పార్క్ ఇప్పటికే ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నది. కానీ ఈ ప్రాజెక్టును కేంద్రం, బీజేపీ నేతలు తామే సాధించినట్టుగా చెప్పుకోవడం విడ్డూరం. ఢిల్లీ పెద్దల భజన మానుకొని, తెలంగాణకు రావాల్సిన నిధులను తీసుకురావడంపై తెలంగాణ బీజేపీ నేతలు దృష్టి పెట్టాలి. పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, దిగుమతులను తగ్గించినప్పుడే వస్త్ర రంగం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. కేవలం ప్రచారం కోసం చేసే ప్రారంభోత్సవాలు సరికాదు. ఇలాంటి ధోరణితో సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతుంది.

# బాలికలకు భరోసా అందరి బాధ్యత

పల్లెవెలుగు మే 20

సమాజం పురోగతికి నిజమైన కొలమానం మహిళలకు, ముఖ్యంగా బాలికలకు లభించే భద్రత, గౌరవం, న్యాయంలోనే ఉంటుంది. ఇటీవల వెలుగులోకి వచ్చిన మన రాష్ట్రానికి చెందిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావటం ఒక చేదు నిజాన్ని బట్టబయలు చేసింది. సమాజం పురోగతికి నిజమైన కొలమానం మహిళలకు, ముఖ్యంగా బాలికలకు లభించే భద్రత, గౌరవం, న్యాయంలోనే ఉంటుంది. ఇటీవల వెలుగులోకి వచ్చిన మన రాష్ట్రానికి చెందిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావటం ఒక చేదు నిజాన్ని బట్టబయలు చేసింది. చట్టాలు ఎన్నో ఉన్నా, సెక్షన్లు ఎన్నెన్ని ఉన్నా, పోరాటాలు ఎన్ని జరిగినా..అధికార బలం, అంగబలం, ఆర్థిక బలం ఉన్నవారి ఎదుట బాధితులు ఇంకా న్యాయం కోసం పోరాడాల్సిన పరిస్థితి పూర్తిగా మారలేదని ఈ ఘటన స్పష్టం చేసింది. చట్టం లక్ష్యం ఏమిటి? వాస్తవం ఏమిటి? పోక్సో చట్టం ఒక స్పష్టమైన లక్ష్యంతో రూపొందింది. 18 ఏండ్లలోపు బాలికలను లైంగిక నేరాల నుంచి రక్షించటం, నేరస్థులపై కఠిన శిక్షలు విధించటం, మైనర్లకు అనుకూలమైన విచారణ వాతావరణాన్ని కల్పించటం, వారి గోప్యతను కాపాడటం, త్వరితగతిన న్యాయం అందించటం. తాజాగా పోక్సో కేసు వెలుగుచూసిన తర్వాత ప్రజల మనసులో మెదిలే ప్రశ్న ఒక్కటే..చట్టాలు పుస్తకాల్లో ఉన్నంత బలంగా క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా? మైనర్ బాలికపైనే విచారణ ఎందుకు? ఒక బాలిక ధైర్యంగా తనకు జరిగిన అన్యాయాన్ని బయటపెట్టినప్పుడు, సమాజం ఆమెకు అండగా నిలబడాలి. కానీ మనం చూస్తున్నది దానికి పూర్తి విరుద్ధం. ఆమె వయస్సును ప్రశ్నించటం, కుటుంబాన్ని అవమానించటం, వ్యక్తిత్వ హననానికి దిగజారటం వంటి చర్యలు అమానుషం. అంతకంటే బాధాకరమైన విషయం ఏమిటంటే, కొంతమంది రాజకీయ నేతల అనుచరులు, డబ్బులు తీసుకుని పనిచేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఆ బాలిక, ఆమె కుటుంబం గురించి తప్పుడు కథనాలను వ్యాప్తి చేస్తూ, ఆరోపణల తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేయటం. ఆమె విశ్వసనీయతను దెబ్బతీయడానికి ప్రత్యామ్నాయ కథనాలు సృష్టించటం సమాజం సిగ్గుపడాల్సిన విషయం. పోక్సో చట్టం మైనర్ల గౌరవాన్ని కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నది. అలాంటప్పుడు అదే గౌరవాన్ని బహిరంగంగా దెబ్బతీయటం మరింత ఆందోళనకరం. ఈ కేసులో ఆరోపణల తీవ్రత ఉన్నప్పటికీ, ఎఫ్ఐఆర్ ఆలస్యంగా నమోదు కావటం, నిందితుడిని వెంటనే అరెస్టు చేయకపోవటం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ఇదే స్థానంలో ఒక సాధారణ వ్యక్తి ఉంటే ఇదే విధానం ఉండేదా? అనే ప్రశ్న అనివార్యంగా తలెత్తుతున్నది. ఈ సంఘటన బయటపెట్టిన చేదునిజాలు కొన్ని సందర్భాల్లో ప్రధాన మీడియా పూర్తిగా మౌనం వహించగలదు. రాజకీయ పలుకుబడి, అధికారం దర్యాప్తులను ప్రభావితం చేసే ప్రమాదం ఉన్నది. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటే, అది ప్రజాస్వామ్యానికే ముప్పు. న్యాయం కోరుతున్న ఒక బాలికపై వేసిన నిందలు, రకరకాల వేధింపులు మన సామాజిక బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. వ్యవస్థలు మౌనం వహించిన ఈ చీకటిలో ఆశ చూపింది ఒక్కటే..ప్రజల గొంతు. సామాజిక మాధ్యమాల వేదికగా సామాన్య పౌరులు చేసిన నిరంతర పోరాటం, ప్రశ్నించటం, ఒత్తిడి తేవటం వల్లే ఈ కేసు ముందుకు సాగింది. ఈ విషయాన్ని ప్రజా చర్చలో సజీవంగా ఉంచింది ప్రజలే. ఈ ఒత్తిడి లేకపోతే కేసు ఇంత దూరం వచ్చేదా? అరెస్టులు జరిగేవా? అనే ప్రశ్నలు ప్రజల్లో సహజంగానే తలెత్తుతున్నాయి. ఇది రాజకీయ అధికార దుర్వినియోగంపై ప్రజల ఐక్యత సాధించిన విజయం. న్యాయంపై నమ్మకం




నిలవాలంటే నిందితుడి అరెస్టు కేవలం ఆరంభం మాత్రమే; అంతిమ న్యాయం కాదు. కేసు ఇంకా కొనసాగుతున్నది. పలుకుబడి ఉన్న రాజకీయ కుటుంబానికి చెందిన వ్యక్తి ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పుడు, దర్యాప్తు పూర్తిగా పారదర్శకంగా, ఎలాంటి జోక్యం లేకుండా జరగాలి. మైనర్ల గౌరవాన్ని కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నది. అలాంటప్పుడు అదే గౌరవాన్ని బహిరంగంగా దెబ్బతీయటం మరింత ఆందోళనకరం. ఈ కేసులో ఆరోపణల తీవ్రత ఉన్నప్పటికీ, ఎఫ్ఐఆర్ ఆలస్యంగా నమోదు కావటం, నిందితుడిని వెంటనే అరెస్టు చేయకపోవటం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ఇదే స్థానంలో ఒక సాధారణ వ్యక్తి ఉంటే ఇదే విధానం ఉండేదా? అనే ప్రశ్న అనివార్యంగా తలెత్తుతున్నది. ఈ సంఘటన బయటపెట్టిన చేదునిజాలు కొన్ని సందర్భాల్లో ప్రధాన మీడియా పూర్తిగా మౌనం వహించగలదు. రాజకీయ పలుకుబడి, అధికారం దర్యాప్తులను ప్రభావితం చేసే ప్రమాదం ఉన్నది. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటే, అది ప్రజాస్వామ్యానికే ముప్పు. న్యాయం కోరుతున్న ఒక బాలికపై వేసిన నిందలు, రకరకాల వేధింపులు మన సామాజిక బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. వ్యవస్థలు మౌనం వహించిన ఈ చీకటిలో ఆశ చూపింది ఒక్కటే..ప్రజల గొంతు. సామాజిక మాధ్యమాల వేదికగా సామాన్య పౌరులు చేసిన నిరంతర పోరాటం, ప్రశ్నించటం, ఒత్తిడి తేవటం వల్లే ఈ కేసు ఈ నేపథ్యంలో సంబంధిత కేంద్ర మంత్రి నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలి. ఇది రాజకీయ డిమాండ్ కాదు; న్యాయ ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టటానికి అవసరమైన చర్య. ఆ వ్యక్తి అధికారంలో ఉన్నంతకాలం దర్యాప్తు పూర్తిగా స్వతంత్రంగా జరుగుతుందని ప్రజలకు నమ్మకం కల్పించటం కష్టం. ఒక బాలికకు న్యాయం జరిగేలా చూడటానికి, దర్యాప్తుపై ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి ప్రభావం ఉండకూడదు. పదవి కంటే న్యాయం గొప్పది. అధికారం కంటే చట్టం గొప్పది. ముగింపు: ఇది కేవలం ఒక బాలిక వ్యక్తిగత విషయం కాదు. ఇది మన కుమార్తెల భవిష్యత్తు, భద్రతకు సంబంధించిన ప్రశ్న. 'నువ్వు ఒంటరివి కావు, నీ వెనుక సమాజం ఉన్నది' అనే నమ్మకాన్ని ప్రతి బాలికకు కల్పించాల్సిన బాధ్యత మనందరిది. న్యాయం కోసం పక్షపాతాలకు అతీతంగా ఐక్యంగా నిలబడటం మనందరి సామాజిక బాధ్యత. బాలికకు దక్కాల్సిన గౌరవం, రక్షణ, న్యాయం..ఇవి రాజకీయ నినాదాలు కాదు; రాజ్యాంగం కల్పించిన హక్కులు.

# పోక్సోతో చెలగాటమా




పల్లెవెలుగు మే 20

పోక్సో కేసు ఇందుకు ఓ ఉదాహరణగా నిలుస్తున్నది. ఓ మైనర్ బాలికపై అత్యాచారం జరుపడమే కాకుండా అభ్యంతరకరమైన ఫొటోలను తన మిత్ర బృందానికి షేర్ చేయడమనేది అతడిపై వచ్చిన అభియోగం. కేంద్రమంత్రి కుమారుడు కావడం వల్ల సహజంగానే దేశవ్యాప్తంగా ఈ కేసు సంచలనం కలిగించింది. ఇక మన రాష్ట్రంలో అయితే చెప్పనక్కరలేదు. అయినా కేంద్రమంత్రి కుమారుని కేసు కావడం వల్ల, ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అత్యంత సందేహాస్పదమైంది. ఆరోపణలు తీవ్రమైనవైనా సకాలంలో స్పందించకపోవడం, నిందితుడి ఫిర్యాదు తర్వాత గానీ బాధిత బాలిక ఫిర్యాదును, నమోదు చేయకపోవడం వంటివన్నీ ఈ కేసును నీరుగార్చే ప్రయత్నాలేనని ప్రజలు నమ్ముతున్నారు. రాష్ట్రంలో హోంశాఖ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన వద్దనే ఉంచుకున్నారనేది ఇక్కడ గమనార్హం. కేసు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కుటుంబ సభ్యుడిది కావటం వల్ల వ్యవస్థ స్పందన ఆశించిన రీతిలో లేదనే భావన ఎల్లెడలా వ్యాపించింది. దేశంలో, రాష్ట్రంలో శాంతిభద్రతలు నిర్వహించాల్సిన పెద్దలే కేసును అడ్డుకునేందుకు, నీరుగార్చేందుకు అనేక మార్గాలు అన్వేషించడం ఏమాత్రం ఆమోదయోగ్యమైన విషయం కానేకాదు. మొదట నమోదు చేసిన పోక్సో చట్టంలోని సెక్షన్లను పోలీసులు, బాధితురాలి స్టేట్‌మెంట్ తర్వాత కఠినమైన సెక్షన్లుగా మార్చారు. నిందితుడు అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన తర్వాత కేంద్ర, రాష్ట్ర పెద్దల వ్యవహారశైలి మరింత ప్రశ్నార్థకంగా మారడం ప్రజల్లో అనేక సందేహాలు రేకెత్తించింది. బాధితురాలి తరఫున బీఆర్ఎస్ దృఢంగా నిలిచింది. అడుగడుగునా యంత్రాంగాన్ని సవాల్ చేసింది. బాధితురాలి కుటుంబానికి అడుగడుగునా అండగా నిలిచింది. న్యాయం కోసం గొంతువిప్పింది. న్యాయం గొంతు నులిమేందుకు ఢిల్లీ మంత్రి, గల్లీ ముఖ్యనేత పట్టపగలే ఒకరికొకరు తోడుగా నిలవడం దిగ్భ్రాంతికరం. కాంగ్రెస్-బీజేపీ దోస్తీ ఈ కేసు సందర్భంగా బాహాటంగానే బరితెగించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యంగా, అదీ తప్పనిసరి పరిస్థితిలో స్పందించడం, కేంద్రమంత్రి పూటకో మాటతో తప్పించుకోజూడటం, కేసుతో బీజేపీకి సంబంధం లేదని ఆ పార్టీ నేతలు స్పందించడం మరింత విడ్డూరం. అటు సోషల్ మీడియాలోనూ బాధితురాలి గుర్తింపును బయటపెట్టడం, ఆమె మైనర్ కాదనే అక్రమ వాదనలు ముందుకు తీసుకురావడం, మెయిన్ స్ట్రీమ్ మీడియా గంపగుత్తగా అమ్ముడుపోవడం వంటి వైపరీత్యాలు చోటుచోసుకున్నాయి. నిందితుడు పరారీలో ఉంటూనే కోర్టులో ముందస్తు బెయిలు కోసం ప్రయత్నించినప్పటికీ, కోర్టు అందుకు ససేమిరా అనడంతో అన్ని దారులు మూకుపోయాయి. ఎట్టకేలకు నిందితుణ్ని శనివారం పొద్దుపోయిన తర్వాత పోలీసులు నాటకీయంగా అరెస్టు చేయడంతో ఒక ఘట్టం ముగిసింది. తండ్రే స్వచ్ఛందంగా నిందితుణ్ని అప్పగిస్తే బాగుంటుందని సీఎం ఒక దశలో సలహా ఇవ్వడం, అరెస్టు తర్వాత కేంద్రమంత్రి తానే తన కుమారుణ్ని అన్ని విషయాలూ తనిఖీ చేసుకుని అప్పగించానని చెప్పడం లోపాయికారీ వ్యవహారణకు సూచనగా ఎవరికైనా అనిపిస్తే అందుకు వారిని తప్పు పట్టలేము. నిందితుడిపై కోర్టు విచారించి నిర్ణయం తీసుకోవడం అనేది అలా ఉంచితే కేంద్రమంత్రి తీరుతెన్నుల మాటేమిటనేది పెద్ద ప్రశ్న. బాధితురాలిని తన ఇంటికి ఓ పాత్రికేయ మధ్యవర్తి ద్వారా పిలిపించుకుని మాట్లాడినట్టు ఆరోపణలున్నాయి. అక్కడి నుంచి తానే నిందితుడిని అప్పగించానని చెప్పడం వరకు ఆయన ఆద్యంతం చట్టపరంగా అభ్యంతరకరంగానే ప్రవర్తించారని చెప్పవచ్చు. మెయిన్ స్ట్రీమ్ మీడియా గంపగుత్తగా అమ్ముడుపోవడం వంటి వైపరీత్యాలు చోటుచోసుకున్నాయి. నిందితుడు పరారీలో ఉంటూనే కోర్టులో ముందస్తు బెయిలు కోసం ప్రయత్నించినప్పటికీ, కోర్టు అందుకు ససేమిరా అనడంతో అన్ని దారులు మూకుపోయాయి. ఎట్టకేలకు నిందితుణ్ని శనివారం పొద్దుపోయిన తర్వాత పోలీసులు నాటకీయంగా అరెస్టు చేయడంతో ఒక ఘట్టం ముగిసింది. తండ్రే స్వచ్ఛందంగా నిందితుణ్ని అప్పగిస్తే బాగుంటుందని సీఎం ఒక దశలో సలహా ఇవ్వడం, అరెస్టు తర్వాత కేంద్రమంత్రి తానే తన కుమారుణ్ని అన్ని విషయాలూ తనిఖీ పోక్సో కేసు నిందితుణ్ని కాపాడేందుకు ప్రయత్నించడం, అరెస్టు తప్పించేందుకు సాయం చేయడం, బాధితులను బెదిరించడం, బేరాలాడటం.. ఇవన్నీ అక్రమ ప్రవర్తన కిందకే వస్తాయి. అలాంటి చర్యలకు కూడా శిక్షలు ఉన్నాయి. ఇప్పటికైనా చట్టం ముందు మాన్యులూ, సామాన్యులూ అంతా సమానమేనని చాటిచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. వ్యవస్థపై సడలిన ప్రజల నమ్మకాన్ని తిరిగి నిలబెట్టడం తక్షణావసరం. అంతిమంగా బేటీ బచావ్, బేటీ పఢావ్ అంటూ ఊదరగొట్టే నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్ పోక్సో వంటి కేసును తారుమారు చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తిని మంత్రివర్గం నుంచి తొలగించి, తన చిత్తశుద్ధిని చాటుకోవాల్సి ఉన్నదని చెప్పక తప్పదు.

# ఇంధన ధరల పెంపును నిరసిస్తూ ఏపీలో వైసీపీ నిరసనలు

**అమరావతి : పల్లెవెలుగు మే 20**




కేంద్రం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా వైసీపీ ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించింది. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో శాంతియుతంగా ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు. కేంద్రం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా వైసీపీ ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించింది. గుంటూరులో జరిగిన ఆందోళనలో మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో కన్నా ఏపీలోనే పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని ఆరోపించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం కమీషన్లు వచ్చే పనులు మాత్రమే చేస్తుందని మండిపడ్డారు. పొదుపు పేరుతో డ్రామాలు, స్టంట్‌లు చేస్తున్నారని విమర్శించారు. ముగ్గుర్ని కంటే ముప్పై వేలు, నలుగురిని కంటే నలభై వేలు ఇస్తామని అంటున్న చంద్రబాబు పిల్లల్ని కనమని చెప్పే నైతికత లేదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ ఏపీలో ఆర్టీసీని ప్రైవేటీకరించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. అప్పులు చేసి అమరావతిపై పెట్టడం దారుణమని ఆరోపించారు. తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో దున్నపోతును ఆటోకు కట్టి లాగించారు. రైల్వే కోడూరు పార్టీ కార్యాలయం నుంచి టోల్‌గేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

# తిరుమల శ్రీవారి దర్శన ఆగస్టు నెల కోటా విడుదల

**తిరుమల వేంకటేశ్వర స్వామి వివిధ దర్శనాలు, గదులు ఆగస్టు నెలకు సంబంధించి కోటా వివరాలను టీటీడీ వెల్లడించింది.**

**తిరుమల : పల్లెవెలుగు మే 20**



తిరుమల వేంకటేశ్వర స్వామి వివిధ దర్శనాలు, గదులు ఆగస్టు నెలకు సంబంధించి కోటా వివరాలను టీటీడీ వెల్లడించింది. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల ( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను మే 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నామని వివరించింది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ టికెట్లు పొందిన వారు 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయని వివరించారు. 21న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, సాలకట్ల పవిత్రోత్సవాల టికెట్లను ఉదయం 10 గంటలకు ఆన్ లైన్ లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అదే విధంగా వార్షిక పవిత్రోత్సవాల 23 నుంచి 25వ తేదీ వరకు టికెట్లను విడుదల చేస్తామన్నారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు , 23న ఉదయం 10 గంటలకు అంగ ప్రదక్షిణ టోకెన్లు , ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను, మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను విడుదల చేస్తామని వెల్లడించారు. 25న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను, మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను విడుదల చేస్తామని వివరించారు. భక్తులు వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని అధికారులు కోరారు.

# 'నీట్' వైఫల్యం విద్య కేంద్రీకరణ ఫలితమే

**పల్లెవెలుగు మే 20**




నీట్ పరీక్షల నిర్వహణలో జరుగుతున్న వరుస వైఫల్యాలు, పేపర్ లీక్ వ్యవహారాలు దేశ విద్యా వ్యవస్థలో నెలకొన్న తీవ్ర సంక్షోభానికి అద్దం పడుతు న్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా కేంద్రీకరణ, కార్పొరేటీకరణ విధానాలే కారణం. "ఒకే దేశం ఒకే పరీక్ష" అనే నినాదంతో కేంద్రం తీసుకువచ్చిన ఈ విధానం రాజ్యాంగం కల్పించిన సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోంది. విద్య అనేది ఉమ్మడి జాబితాలో ఉన్న అంశం అయినప్పటికీ, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ కేంద్రం ఏకపక్షంగా వ్యవహరించడం వల్ల ప్రాంతీయ వైవిధ్యం, స్థానిక భాషలు,రాష్ట్ర బోర్డుల సిలబస్‌లకు విలువ లేకుండా పోయింది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, పేద కుటుంబాల పిల్లలు వైద్య విద్యకు దూరమవుతున్నారు. ఒకప్పుడు వైద్య విద్య అంటే ప్రతిభ, కృషి, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థుల కలగా ఉండేది. కానీ నేడు అది కోచింగ్ మాఫియా, కార్పొరేట్ విద్యా వ్యాపారం, కేంద్రీకృత పరీక్షల ఒత్తిడి, కోట్ల రూపాయల మార్కెట్‌గా మారిపోయింది. నీట్ పరీక్షల నిర్వహణలో వరుసగా బయటపడుతున్న పేపర్ లీకులు, అవకతవకలు, ఎన్‌టిఏ వైఫల్యాలు ఇవన్నీ యాదృచ్ఛిక ఘటనలు కావు. ఇవి దేశంలో అమలవుతున్న నూతన విద్యా విధానాల అసలు స్వరూపాలు. "ఒకే దేశం ఒకే పరీక్ష" అనే నినాదాన్ని కేంద్ర ప్రభుత్వం గొప్ప సంస్కరణగా ప్రచారం చేసింది. కానీ వాస్తవానికి అది భారత సమాఖ్య వ్యవస్థపై దాడిగా మారింది. భారతదేశం భిన్న భాషలు, భిన్న విద్యా విధానాలు, ప్రాంతీయ సామాజిక పరిస్థితులతో కూడిన దేశం. అలాంటి దేశంలో ఒకే విధమైన పరీక్షను రుద్దడం అంటే విద్యలో సమానత్వాన్ని కాదు, అసమానతలను మరింత పెంచడమే. సీబీఎస్‌ఈ సిలబస్ ఆధారంగా రూపొందే నీట్ పరీక్షలు రాష్ట్ర బోర్డుల విద్యార్థులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఇది మరింత అన్యాయంగా మారింది. ఎందుకంటే వారికి అవసరమైన కోచింగ్, ఆంగ్ల భాషా ప్రావీణ్యం, డిజిటల్ వనరులు అందుబాటులో ఉండవు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ ఆధారిత వైద్య ప్రవేశ విధానాలు ఎన్నో సంవత్సరాలు విజయవంతంగా కొనసాగాయి. స్థానిక విద్యార్థులకు అవకాశాలు లభించేవి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా వైద్య విద్యలోకి వచ్చేవారు. కానీ నీట్ అమలుతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు విద్యార్థి రెండు సంవత్సరాలు ఇంటర్ చదవడం కాదు, అసలు జీవితం మొత్తం కోచింగ్ సెంటర్ చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడింది. ఉదయం స్కూల్, రాత్రి కోచింగ్ కాదు, ఇప్పుడు నేరుగా స్కూల్ వ్యవస్థనే నిర్వీర్యం చేసి "ఇంటిగ్రేటెడ్ కోచింగ్" పేరిట విద్యను వ్యాపారంగా మార్చేశారు.కోటా, హైదరాబాద్, విజయవాడ, ఢిల్లీ వంటి నగరాలు కోచింగ్ పరిశ్రమల కేంద్రాలుగా మారాయి. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను మార్కుల యంత్రాలుగా తయారు చేస్తున్నారు. ఒక కుటుంబం తమ పిల్లవాడిని డాక్టర్ చేయాలంటే ఇంటిని అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తోంది. మధ్యతరగతి కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోతున్నాయి. పేద విద్యార్థులు మొదటినుంచే పోటీ నుంచి బయటపడుతున్నారు. ఇదే విద్యలో కార్పొరేటీకరణ అసలు రూపం. ప్రభుత్వ విద్యను బలహీన పరచి, ప్రయివేటు కోచింగ్ సంస్థలు, కార్పొరేట్ కాలేజీలకు లాభాలు చేకూర్చే విధంగా మొత్తం వ్యవస్థ పనిచేస్తోంది. నీట్ వ్యవస్థ వల్ల విద్యార్థుల మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. ప్రతి సంవత్సరం కోచింగ్ ఒత్తిడి, పరీక్ష భయం, కుటుంబాల అంచనాలు తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కోటా వంటి నగరాల్లో వరుస ఆత్మహత్యలు దేశాన్ని కుదిపేశాయి. అయినా ప్రభుత్వం సమస్య మూలాలను అర్థం చేసుకోవడం లేదు. విద్యార్థులపై మరింత పోటీ, మరింత ఒత్తిడి మోపుతోంది. వైద్య విద్యను సేవగా కాకుండా కేవలం మార్కెట్ పోటీగా మార్చింది. ఇది మానవీయత కోల్పోయిన విద్యా విధానం. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరు కూడా పూర్తిగా ప్రశ్నార్థకమైంది. వరుసగా పేపర్ లీకులు, ఫలితాల్లో అవకతవకలు, గ్రేస్ మార్కుల వివాదాలు, సాంకేతిక తప్పిదాలు ఇవన్నీ సంస్థ సామర్థ్యంపై తీవ్రమైన అనుమానాలు కలిగిస్తున్నాయి. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడే పరీక్షను నిర్వహించే సంస్థ కనీస పారదర్శకతను కూడా పాటించలేకపోతోంది. పేపర్ లీక్‌ల వెనుక పెద్ద మాఫియాలు, రాజకీయ-కార్పొరేట్ సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. పరీక్ష కేంద్రాల నుంచి కోచింగ్ సంస్థల వరకు విస్తరించిన అవినీతి గొలుసు విద్యా వ్యవస్థను పూర్తిగా కలుషితం చేస్తోంది.ఇది కేవలం పరిపాలనా వైఫల్యం కాదు. ఇది కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విద్యా విధానాల సహజ ఫలితం. జాతీయ విద్యా విధానం2020 కూడా విద్యలో కేంద్రీకరణను, ప్రైవేటీకరణను మరింత వేగవంతం చేస్తోంది. రాష్ట్రాల హక్కులను క్రమంగా హరించి, మొత్తం విద్యా వ్యవస్థను కేంద్ర నియంత్రణలోకి తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. "జాతీయ ప్రమాణాలు" అనే పేరుతో స్థానిక అవసరాలు, భాషలు, సామాజిక న్యాయం అన్నీ పక్కనపడు తున్నాయి. విద్యను ప్రజల హక్కుగా కాకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మార్చే ప్రయత్నం జరుగుతోంది.

# సిద్ధార్థుడి నుంచి బుద్ధుడి దాకా పరిణామక్రమం

**పల్లెవెలుగు మే 20**



బౌద్ధ ప్రామాణిక గ్రంథాల నుండి విషయాలు సేకరించి నేనిక్కడ చర్చించడం లేదు. యువరాజు సిద్ధార్థుడు బుద్ధుడు ఎలా అయ్యాడు? అనే విషయం- ఆయన జీవితంలోని కొన్ని సంఘటనల్ని పరిశీలిస్తూ, ఆయా సందర్భాలలో ఆయన ఎలా స్పందించాడో తెలుసుకుందాం. ఆ స్పందనల్లో క్రమక్రమంగా ఆయనలో వచ్చిన మార్పును, ఆ పరిణామక్రమాన్ని పరిశీలిద్దాం. ఒక సామాన్య రాజకుమారుడు అసమాన్య మేధావిగా, సంఘ సంస్కర్తగా, ప్రపంచానికి జ్ఞానాన్ని పంచిన యుగ పురుషుడిగా ఎలా తయారయ్యాడు? అన్నది తెలుసుకోవాలంటే అతి సున్నితమైన, అతి సూక్ష్మమైన అంశాల్ని తరచి తరచి చూడాల్సి ఉంటుంది. గ్రహించగలిగితే ఈ చిన్న చిన్న సంఘటనల్లోంచి లోతైన, గాఢమైన అంశాల్ని అర్థం చేసుకోవచ్చు- రాహుదోషం: సిద్ధార్థుడికి పెళ్లిఅయ్యింది. భార్యయశోధరతో జీవితం గడుపుతున్నాడు. కొన్ని రోజులుగా యశోధర నది ఒడ్డుకు పోయి, ఏవో కొన్ని ఆచారాలు పాటించి వస్తోంది. ఒక రోజు సిద్ధార్థుడు గమనించి, ఆమెను అడ్డుకుని 'ఎందుకు వెళుతున్నా'వని ప్రశ్నించారు. 'కొన్ని సంప్రదాయాలు పాటించాల్సి ఉందట అత్తయ్య గారు పాటించాలని చెబితే, పాటించకుండా నేను ఎలా ఉండగలనూ?' అని అంటుంది యశోధర. 'సరే ! ఎందుకు పాటించమంటుందో ఆమెను అడగలేదా?' 'లేదు పిల్లల క్షేమమే కదా ఏ తల్లయినా కోరుకుంటుంది? ఆమె ఆజ్ఞ శిరసావహించడమే నేను చేయగలను!' 'అయితే, మా అమ్మను నువ్వు ప్రశ్నించలేదు. విషయం తెలుసుకోలేదు- అయితే, నేనే వెళ్లి, అడుగుతా'- అంటూ సిద్ధార్థుడు తన తల్లి దగ్గరకు వెళ్లి 'ఇంట్లో ఈ ఆచారాలేమిటమ్మా? రోజూ యశోధర ఎండలో నది ఒడ్డుకు వెళ్లడం ఏమిటీ? ఎందుకీ పనికిరాని ఆచారాలూ ?' అని అడిగాడు. 'తప్పు నాయనా! అలా అనకు. యశోధరకు రాహుదోష ముందని మన కుల గురువు వాచస్పతిగారు చెప్పారు సిద్ధార్థా! అందుకే పిల్లలు కలగడం లేదన్నాడు' అంది తల్లి. 'కుల గురువు వాచస్పతి రాహువును ఎప్పుడైనా చూశాడా ? ఆయన ఎప్పుడైనా శనితోనూ, మంగళ్‌తోనూ కలిశాడా? ఎందుకు మనమంతా కళ్లు మూసుకుని, శాస్త్రాలు ప్రామాణికమన్న భ్రమలో ఉంటున్నాం?' అని అన్నాడు సిద్ధార్థుడు వేదనాభరితమైన హీన స్వరంతో- 'శాస్త్రాలు ప్రామాణికమని మన కుల గురువులు చెప్పారు. మనం పాటిస్తూ ఉండాలి' అంది తల్లి. 'ప్రామాణికం? ఎలా ప్రామాణికం? ఈ సృష్టిలో, ఈ ప్రకృతిలో ప్రతిదీ నిరంతరం మారుతూనే ఉంటుంది. అయినప్పుడు మరి ఈ శాస్త్రాలు కాలానుగుణంగా మారవెందుకూ?' 'ఎందుకంటే సిద్ధార్థ! అవి సనాతనమైనవి. ఈశ్వరుడి కృప వల్ల అవి మానవ జాతికి లభించాయి 'అహఁ ఆయన ఇచ్చినప్పుడు ఎవరు చూశారూ? ఆయన ఎవరికి ఇచ్చాడు? ఒక వేళ నిజంగా ఈశ్వరుడంటూ ఉంటే-యశోధరా బాధలు ఆయనకు పట్టవా? ప్రపంచంలో ఇంత దుఃఖం ఉంటే, ఇన్ని బాధలు ఉంటే వాటిని తీర్చకుండా ఆయన ఏం చేస్తున్నట్లూ? ప్రపంచంలో ఇంత అశాంతి ఎందుకున్నట్టూ? అమ్మా! నువ్వు చెప్పగలవా? మన కులగురువు చెప్పగలడా? మీరు నమ్ముతున్న ఆ ఈశ్వరుడైనా చెప్పగలడా?' అంటూ విసుగ్గా వెనుదిరిగి వెళ్లిపోయాడు సిద్ధార్థుడు. తొలిసారి సన్యాసిని కలిసిన సిద్ధార్థుడు: సిద్ధార్థుడు ఒక సన్యాసిని కలవాలని అనుకుంటాడు. ఆ సన్యాసి శూద్రులు నివసించే ప్రాంతంలో ఉన్నాడని తెలుసుకుని, అక్కడికి వెళతాడు. ఆసన్యాసి సిద్ధార్థుణ్ణి చూడగానే, అన్ని ఆభరణాలు, రాజ వస్త్రాలు వదిలేసి, మామూలు వస్త్రాలలో వచ్చి కూర్చోమంటాడు. సిద్ధార్థుడు అలాగే చేస్తాడు. అప్పుడు ఆ సన్యాసి గురువు- సహజంగా, సాధారణంగా ఉండటంలోని విశిష్టతను వివరిస్తారు. 'బంగారం, ధనం, విలువైన వస్త్రాలు అహంకారానికి ప్రతీకలని', అవి వదిలేస్తేనే నువ్వేమిటో నీకు తెలుస్తుందనీ చెపుతాడు. నిన్ను నువ్వు తెలుసుకోవాలంటే ముందు సహజంగా ఉండడం నేర్చుకోవాలి! అప్పుడే నీలో ఉన్న సత్యం బహిర్గతమౌతుంది అని చెప్పుతాడు ఆసన్యాసి. అక్కడే ఆక్షణమే సిద్ధార్థుడికి ఆ విషయం అనుభవంలోకి వస్తుంది. జ్ఞానం- బాహ్య అలంకరణల్లోంచి రాదు, మనలో ఉన్న సాధారణ, సామాన్య స్థితిలోంచి వస్తుంది అనే విషయం గ్రహిస్తాడు. అది మొదలు అక్కడి నుండి సిద్ధార్థుడిగా ప్రారంభమైన యువరాజు బుద్ధుడయ్యాక చెప్పిన విషయం కూడా అదే! ప్రయాణం బాహ్య ప్రపంచంలో కాదు అంతర ప్రపంచంలో చేయాలి! నీలోకి నువ్వు ప్రయాణించాలి! ముందు నిన్ను నీవు తెలుసుకోవాలి!! అనేదాక చేరుకున్న సిదార్థుడు, బుద్ధుడయాడు! పరిశ్రమిస్తే ఇది అందరికీ సాధ్యమే అనికూడా అన్నారు. గురువు పరీక్షలో నెగ్గిన సిద్ధార్థుడు:అరణ్యంలో ఒక ఆశ్రమం. అక్కడ గురువు ముందు కొందరు యువకులు కూర్చుని ఉన్నారు. అందులో వారి ప్రవర్తన, నమ్రత, సభ్యత, సంస్కారాలను, ఆలోచనా విధానాన్ని గురువుగారు పరీక్షించి, అందులోంచి ఆయన తన శిష్యులను ఎన్నుకుంటారు. సిదార్థుణ్ణి రెండో రోజే గురువుగారు దగ్గరకు పిలిచి, ముంజేతికి జపమాల చూడతారు. అంటే- నిన్ను శిష్యుడిగా స్వీకరిస్తున్నానని చెప్పడం సిద్ధార్థుడు వినయంగా ప్రణమిల్లి పక్కన నిలబడతాడు. గురువుగారు మరొక శిష్యుణ్ణి కూడా పిలిచి, ముంజేతికి జపమాల చుడతాడు. అతను కూడా నమస్కరించి, 'గురుదేవా! మిమ్మల్ని ఒక ప్రశ్న అడగొచ్చా?' అని ప్రశ్నిస్తాడు. గురువు గారు చిరునవ్వుతో 'అడుగు'అని అంటారు. 'గురుదేవా! నా గురించి నేను చెప్పుకునేది ఏముంది? ఇంతకు ముందే ఎంతో మంది గురువుల వద్ద జ్ఞానమార్జించాను. వేదాలు నాలుగూ కంఠస్తం చేశాను. ఉపనిషత్తుల్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశాను. అయినా నన్ను శిష్యుడిగా స్వీకరించడానికి వారం రోజుల సమయం తీసుకున్నారు. కానీ, ఈ సిద్ధార్థుణ్ణి వచ్చిన రెండో రోజే శిష్యుడిగా ఎందుకు స్వీకరించారో నాకు అర్థం కావడం లేదు' అన్నాడు. 'సరే! నీ ప్రశ్నకు సమాధానం దొరుకుతుంది'- అన్నాడు గురువు. 'నాకు ఒక విషయం చెప్పు. ఈ ఇసుకను ఈ మట్టి పాత్రలో ఉన్న నీటిలో వేస్తున్నా ను. యోగ సాధనకు సంబంధించి దీన్ని ఎలా వివరిస్తావూ?' అని అడిగాడు. 'ఓస్! అదేమంత కఠినమైన విషయం కాదు గురువర్యా! ఇసుక రేణువులు నీటి అడుగు భాగానికి చేరతాయి. కొంత సేపటికి పాత్రలోని నీరు నిశ్చలమై పోతుంది. ఆ తర్వాత ఆ నీరు తాగడానికి యోగమవుతుంది. అప్పుడు మనం ఆ పై నీటిని నిస్సంకోచంగా తాగొచ్చు' అని చెప్పాడు శిష్యుడు. 'నేను యోగ సాధనకు సంబంధించిన విషయం చెప్పమన్నాను శిష్యా!'- అని గురువు తను అడిగిన విషయాన్ని గుర్తు చేశాడు. శిష్యుడు నిశ్శబ్దంగా నిలబడిపోయాడు.

# 'ఉపాధి హామీ'ని దెబ్బతీశారు

పల్లెవెలుగు మే 20

స్వాతంత్ర్యానంతర కాలంలో భారతదేశంలో ప్రజలపై ఎక్కువ ప్రభావం కలిగించిన చట్టంగా 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని' గురించి చెప్పవచ్చు. కేవలం పేదలకు కొంత నిధిని కేటాయించడమో, గతంలో నడిచిన 'పనికి ఆహారం' వంటి మరొక పథకమో కాదిది. ఎన్ని పరిమితు లున్నప్పటికీ, ఈ చట్టం 'ఉపాధి హక్కు' ను గుర్తించింది. కోరిన ప్రతీ ఒక్కరికీ కనీసం వంద రోజులకు తగ్గకుండా పని కల్పించా ల్సిందేనని ఈ చట్టం నిర్దేశించింది. ఆ విధంగా ఈ చట్టం ప్రపంచంలోనే అతి పెద్ద ఉపాధి కల్పన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. చాలా ఇబ్బందుల్లో ఉండే పలు గ్రామీణ పేద కుటుంబాలకు గణనీయంగా ఊరట కల్పించింది. ఉపాధి హక్కును రాజ్యాంగ హక్కుగా గుర్తించనప్పటికీ, ఆ హక్కును దాదాపు రాజ్యాంగబద్ధం చేసినంత పనిచేసింది. పార్లమెంటు లోపలే కాకుండా, వెలుపల కూడా ఈ చట్టం రూపకల్పన మీద చర్చ జరిగింది. పార్లమెంటు సభ్యులతోబాటు విద్యావేత్తలు, ఆర్థికవేత్తలు, ప్రజా మేధావులు, కార్మికవర్గ ప్రతినిధులు, పౌర సంస్థలు ఆ చర్చల్లో భాగస్వాములయ్యారు. ఆ తర్వాతనే ఆ చట్టం ఆమోదించ బడింది. అది కూడా ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఆ విధంగా ఈ చట్టం గ్రామీణ పేదలకు ఒక రాజ్యాంగబద్ధమైన హామీని ఇచ్చినట్లైంది. అప్పటి ప్రభుత్వ భాగస్వాముల్లో ఈ చట్టాన్ని వ్యతిరేకించినవారూ లేకపోలేదు. కాని యుపిఎ ప్రభుత్వాన్ని వెలుపల నుండి బలపరిచిన వామపక్ష పార్టీల ఒత్తిడి ఫలితంగా ఈ చట్టాన్ని తీసుకురాక తప్పలేదు. మొత్తానికి అన్ని పార్టీలూ, బీజేపీతో సహా, ఈ చట్టాన్ని అంగీకరించక తప్పలేదుఆ చట్టం ద్వారా ఉనికిలోకి వచ్చిన ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకే గాక, పట్టణ పేదలకూ జీవనాధారమైంది. కరోనా మహమ్మారి కాలంలో పెద్ద సంఖ్యలో తమ తమ గ్రామాలకు మరలిపోయిన లక్షలాది కూలీలకు ఈ పథకమే జీవనాధారమైంది. చాలా పరిమిత స్థాయిలోనైనప్పటికీ, ఈ చట్టం సమాజంలోని వర్గ శక్తుల బల పొందికను మార్చింది. ఈ చట్టం ఫలితంగా కూలి రేట్లు పెరిగే ప్రమాదం ఉందని గ్రామీణ ధనిక రైతాంగం ఆందోళనకు గురవడమే కాదు, ఆ గ్రామీణ పేద శ్రామికులు తమ "అదుపు" తప్పిపోతారని, తమ చేయి దాటి పోతారని కలవరపడ్డారు. అందుకే ఆ వర్గాలు ఈ ఉపాధి హామీ చట్టాన్ని వ్యతిరేకించారు. వారి వర్గ వ్యతిరేకత అంతా అప్పుడే కొత్తగా అధికారంలోకి వచ్చిన బీజేపీ చుట్టూ సమీకృతమైంది. "అభివృద్ధి" కోసం వెచ్చించవలసిన నిధులను ఇలా ఉపాధి పథకాల కోసం వృధా చేయడం వలన దేశాభివృద్ధి దెబ్బ తింటుందన్న తప్పుడు వాదన ముసుగులో బీజేపీ ఈ పథకానికి వ్యతిరేకంగా వాదించడం మొదలుబెట్టింది. దానికి అదనంగా ఈ పథకం అమలులో అవినీతి పెరిగిపోతోందన్న వాదనను జోడించింది. ఫాసిస్టు స్వభావం కలిగిన బీజేపీ వంటి శక్తులు ప్రజలకు ఎటువంటి 'హక్కులూ' ఉండరాదని, వారికి కేవలం 'బాధ్యతలు' మాత్రమే ఉండాలని వాదిస్తాయి.ఫలితంగా మహాత్మాగాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త పథకం వచ్చింది. ఈ కొత్త చట్టాన్ని ఆమోదింపజేసుకోడానికి బీజేపీ తన 'చేతివాటాన్నంతటినీ' ప్రదర్శించింది. కొత్త చట్టాన్ని చాలా హడావుడిగా ప్రవేశపెట్టింది. పార్ల మెంటులో దాదాపు ఎటువంటి చర్చా జరగనేలేదు. వెంటవెంటనే మూజు వాణి ఓటుతో ఆమోదింపజేసుకుంది. ఈ కొత్త చట్టం జూలై 1వ తేదీ నుండి అమలు కానుంది. ఈ కొత్త చట్టం పాత పథకంలోని అనేక అంశాలలో ప్రతికూల మార్పులను ప్రవేశ పెట్టింది. ఇంతవరకూ కేంద్రం తొంభైశాతం ఖర్చును భరిస్తూ వుంటే రాష్ట్రాలు పది శాతం ఖర్చును భరించేవి. ఇప్పుడు కేంద్రం వాటా కాస్తా అరవైకి తగ్గి రాష్ట్రాల వాటా నలభైకి పెరిగింది. ఈ మార్పును కేంద్రం ఏక పక్షంగా, రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదిం చకుండా తీసుకు వచ్చింది. ప్రస్తుత నయా ఉదారవాద విధానాల చట్రంలో ఇప్పటికే ఆర్థిక వనరులు కుదించుకు పోయి ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు ఇది తలకుమించిన భారంగా మారబో తోంది. పాత అమ్మకం పన్ను విధానం స్థానంలో జిఎస్‌టిని తీసుకువచ్చినందు వలన ఇబ్బందులు పడుతున్న రాష్ట్రాలకు ఈ మార్పు మరింత ఇబ్బందిని కలగజేయక మానదు.పాత చట్టం ఉపాధి కోరుకున్న ప్రతీ ఒక్కరికీ ఉపాధిని కలుగజేయాల్సిందేనని నిర్దేశించింది. తద్వారా ఉపాధిని ఒక హక్కుగా పేదలకు కల్పించింది. ఇప్పుడు ప్రభుత్వం ఎక్కడెక్కడ ఈ పథకాన్ని అమలు చేయాలో ప్రకటిస్తుంది. అక్కడ మాత్రమే ఉపాధి కల్పించబ డుతుంది (అటువంటి ప్రాంతాల్లో కల్పించవలసిన పనిదినాల సంఖ్యను 100 నుంచి 125 కి పెంచినట్టు ప్రకటించారు). అయితే ఈ కొత్త పథకానికి ఎటువంటి పరిమితులనూ విధించలేదని ప్రభుత్వ అధికార ప్రతినిధులు మాట్లాడుతున్నారు. అయితే, కొత్త చట్టంలో ఏముంది, ఏమి లేదు అన్నది ఇప్పుడు అప్రస్తుతం. ఎందుకంటే పాత చట్టాన్ని కూడా ఆచరణలో నీరుగారుస్తూ వచ్చింది మోడీ ప్రభుత్వం. ఆ వివరాలను లిబ్‌టెక్ ఇండియా అనే సంస్థ తన అధ్యయనంలో తెలిపింది.2024-25తో పోల్చితే 2025-26లో ఉపాధి హామీ పనులు పొందిన గృహాల సంఖ్య 8.2 శాతం తగ్గిపోయింది. పనులు పొందిన శ్రామికుల సంఖ్య 9.1 శాతం తగ్గిపోయింది. మొత్తం కల్పించిన పని దినాలైతే ఇంకా ఎక్కువ మోతాదులో 21.5 శాతం మేరకు తగ్గిపోయాయి. 2024-25లో 268.44 కోట్ల పని దినాలు కల్పించారు. అదే 2025-26లో 210.73 కోట్ల పని దినాలను మాత్రమే కల్పించారు. దాంతో సగటున ఒక్కో కుటుంబమూ 2025-26లో రూ.1938 మేరకు ఆదాయాన్ని కోల్పోయింది. కరోనా మునుపటి కాలంలో పొందగలిగిన ఆదాయాల కన్నా 2025-26లో తగ్గిపోయాయి.దేశంలో పేదరికం తగ్గిపోయిందని, అందువల్లే ఉపాధి హామీ పనులకు వచ్చేవారి సంఖ్య తగ్గిపోయిందని కొందరు వాదిస్తు న్నారు. కాని ఇది బొత్తిగా అర్థం లేని వాదన. ఉపాధి హామీ పనులను కేటాయించమని కోరుతూ తమ పేర్లను నమోదు చేయించుకున్నవారు 2024-25లో 14.98 కోట్ల మంది ఉంటే, 2025-26లో వారి సంఖ్య 15.46 కోట్లకు పెరిగింది. వేరే చోట్ల పనులు దొరుకుతూ వుంటే ఈ పథకం కింద నమోదు చేసుకునేవారి సంఖ్య ఎందుకు పెరుగుతుందిఈ పథకం కింద ఉపాధి పనులు తగ్గిపోవడానికి ఒక ముఖ్య కారణం బడ్జెట్ కేటాయింపులో విధించిన 5 శాతం కోత. దానికి తోడు అంతకు మునుపటి ఏడాదిలో చెల్లించవలసిన వేతనాల బకాయిలు రూ.పది వేల కోట్లు పైగా పేరుకుపోయాయి. ఆ విధంగా ఈ పథకాన్ని ఆర్థికంగా నిధులను కేటాయించ కుండా ఎండబెట్టారు. అందువలన పనిదినాల సంఖ్య తగ్గిపోయింది. కోరిన ప్రతీ ఒక్కరికీ పని కేటాయించా లన్న నిబంధన ఉన్నప్పటికీ ఈ విధంగా నీరుగార్చి నప్పుడు కొత్త పథకంలో ఉపాధి ఒక హక్కుగా లేకుండా పోయిన తర్వాత పరిస్థితి ఏం కానున్నదో ఊహించవచ్చు.అవినీతిని నిర్మూలించే పేరుతో ఈ పథకం అమలు కోసం కొత్త సాంకేతిక పద్ధతులను ప్రవేశ పెట్టారు. ఆధార్-ఆధారిత చెల్లింపు ల పద్ధతిని, ఆన్‌లైన్ హాజరు విధా నాన్ని తీసుకువచ్చారు. దాంతో ఈ-కెవైసిని పూర్తి చేయలేని అనేకమంది పేదలకు పనులు దొరకకుండా పోతున్నాయి.ఎస్.ఐ.ఆర్‌లో కూడా ఇదే విధంగా 'ఆధునిక సాంకేతిక పద్ధతులను' ప్రవేశపెట్టారు. తద్వారా 'చొరబాటు దారుల' పేర్లను తొలగించవచ్చునని అన్నారు. కాని అచరణలో లక్షలాదిమంది నిజమైన ఓటర్ల పేర్లు ఎగిరిపోయాయి. ఇప్పుడు ఉపాధి హామీ పథకంలో కూడా అదే విధంగా 'సాంకేతికత'తో పేదలకు పనులను నిరాకరిస్తున్నారు. ఆ విధంగా ప్రజల హక్కులను ఊడలాక్కోడానికి 'సాంకేతికత' ను ఉపయోగించే ఎత్తుగడల అమలులో బీజేపీ ప్రభుత్వం ఆరితేరింది.కొత్త పథకంలో కేంద్ర-రాష్ట్రాల మధ్య నిధుల నిష్పత్తిలో వచ్చిన మార్పు ఫలితంగా ఈ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్రాలకు ఇబ్బందులు పెరుగు తాయి. అదేవిధంగా సాంకేతికత ప్రవేశ పెట్టడం ద్వారా చాలా మందికి పనులు దొరకకుండా పోయే ప్రమాదం ఉంది. పేరుకి పని దినాలను 100 నుండి 125కి పెంచుతామని ప్రకటించినా, ఆచరణలో మాత్రం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీస్తున్నారు.




# నాలుగు మండలాల్లో లోటు

పల్లెవెలుగు మే 20




జిల్లాలో నాలుగు మండలాల్లో రైతులను లోటు వర్షపాతం వెంటాడుతోంది. వర్షపాతానికి సంబంధించిన తాజా గణాంకాలను ప్రభుత్వం.. అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ గణాంకాలను పరిశీలిస్తే.. గతేడాది జూన్ 1 నుంచి ఈ నెల 19 వరకు జిల్లావ్యాప్తంగా సగటున 'సాధారణ' వర్షపాతమే నమోదైనప్పటికీ, మండలాల వారీగా మాత్రం భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. జిల్లాలో నాలుగు మండలాల్లో రైతులను లోటు వర్షపాతం వెంటాడుతోంది. వర్షపాతానికి సంబంధించిన తాజా గణాంకాలను ప్రభుత్వం.. అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ గణాంకాలను పరిశీలిస్తే.. గతేడాది జూన్ 1 నుంచి ఈ నెల 19 వరకు జిల్లావ్యాప్తంగా సగటున 'సాధారణ' వర్షపాతమే నమోదైనప్పటికీ, మండలాల వారీగా మాత్రం భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. జిల్లాలోని మెజారిటీ ప్రాంతాల్లో వాతావరణం సాగుకు అనుకూలంగా ఉండగా, కొన్ని ప్రాంతాల్లో కుంభవృష్టి, పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లావ్యాప్తంగా ఈ వ్యవధిలో 1142.6 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 1134.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే కేవలం -0.73 శాతం మాత్రమే తక్కువ. ఇది భూగర్భ జలాల పెంపునకు, తాగునీటి ఎద్దడి నివారణకు సానుకూలంగా మారింది. నాలుగు మండలాల్లో లోటు జిల్లా వర్షపాతం గణాంకాలు వెల్లడి.

# కాలం మారింది-మారాల్సిందేమిటి

పల్లెవెలుగు మే 20

'సుందరయ్య గొప్ప నాయకుడే. కానీ కాలం మారింది. మనమూ మారాలి' అనేవారున్నారు. సుందరయ్య పాటించిన విలువలు, ఆయన ఆచరణ గురించి మాట్లాడితే 'చాదస్తం'గా కొట్టిపారేసేవారూ లేకపోలేదు. నిజమేడ మారిందేమిటో, మారవల్సిం దేమిటో స్పష్టత అవసరమే!అందుకు తగిన సందర్భం సుందరయ్య వర్ధంతి. 'చాదస్తం' అనే మాట ఎందుకొస్తున్నదో, ఈ రోజుల్లో సుందరయ్య పాటించిన విలువలు అమలు చేయటం సాధ్యం కాదన్న అభిప్రాయాలు ఎందుకు కలుగ్గుతున్నాయో కూడా పరిశీలించాలి. సుందరయ్య మరణించిన 41 సంవత్సరాల తర్వాత ఆయన గురించిన చర్చ ఎందుకు జరుగుతున్నది? వీరుల త్యాగాలు స్మరించుకోవటం, లక్ష్యసాధనకు పునరంకితం కావాలనుకోవటం సహజం. ఇక్కడ లక్ష్యం సాధించటం మాత్రమే కాదు. సుందరయ్య ఒక నమూనా. ఆయన వ్యక్తి మాత్రమే కాదు.. ఒక శక్తి. అందుకే ఆయన గురించి ఇంత చర్చ. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు చూశాం. జండాలు వేరైనా, స్థూలంగా కమ్యూనిస్టు ఉద్యమ పునాదులు చెదిరిన కాలంలో ఉన్నాం. మరోవైపు వేలాది కాంట్రాక్టు, వలస కార్మికులు ఉన్నట్టుండి రోడ్ల మీదకు వస్తున్నారు. పోరుబాట పడుతున్నారు. నిర్మాణాత్మక కార్మికవర్గ సంస్థల, రాజకీయ పార్టీల ప్రయత్నంతో సంబంధం లేకుండానే జరగటం గమనార్హం. ఈ కారణంగానే, అనేక పరిమితులు కూడా ఏర్పడుతున్నాయి. అందుకే కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతికి ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్నది. సుందరయ్య అనగానే గుర్తుకువచ్చేది వర్గపోరాటం. ఆయన ప్రజాజీవితం కార్మిక సంక్తి, వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణంతో మొదలైంది. రైతాంగ పోరాటంతో పెనవేసుకున్నది. పటిష్టమైన విప్లవ పార్టీ నిర్మాణం, పాలక వర్గాలు, బూర్జువా పార్టీల ప్రభావాలకు అతీతంగా పనిచేయటం, పనిపట్ల నిబద్ధత, కమ్యూనిస్టు క్రమశిక్షణకు ఆయనకు ఆయనే సాటి. మతోన్మాద ప్రమాదం గురించి ఆయనేం చెప్పారో కూడా పరిశీలించాల్సిన సందర్భం. ఆయన మీద భగత్‌సింగ్, ఇతర విప్లవకారుల ప్రభావం, గాంధీ ప్రభావం బలంగా ఉన్నాయని ఆయనే చెప్పారు. జైలులో ఉండగా భగత్‌సింగ్ సహచరులు శివవర్మ తదితరులతో చర్చించిన విషయాలు తన ఆత్మకథలో గుర్తుచేసుకున్నారు. ఈ అనుభవాలను రంగరించి, వడపోసి, జీర్ణం చేసుకున్న నాయకుడు కాబట్టే ప్రజానాయకుడ య్యారు. నిర్మాణ దక్షతకు గొప్ప మారుపేరయ్యారు. గత కాలపు అనుభవాల నుంచి నేర్చుకోవటం ఎంత అవసరమో, దుర్లక్షణాలను వదిలించుకోవటం కూడా అంతే ముఖ్యమని, ఆచరించి చూపారు. మూఢ విశ్వాసాలకు తావులేకుండా, కులమతాల బంధనాలు తెంచుకున్నారు. తానూ, లైలా భార్యాభర్తలుగా జీవించాలని నిర్ణయించుకున్నామని పార్టీ నాయకత్వం ముందు ప్రకటించారు. కలిసి జీవించారు. సంప్రదాయాల పేరుతో అమలు జరుగుతున్న మూఢ విశ్వాసాలకు "నేను వ్యతిరేకమేడ కానీ, ఇంట్లో బంధుమిత్రులు ఒప్పుకోవటం లేదని" సాకులు వెతుకుతున్న కాలంలో, ఆనాటికన్నా ఆధునిక ప్రపంచంలో ఉన్నాం కదా! అంతటితో ఆగడంలేదు. ఇప్పుడు వారం రోజుల పెండ్లితంతు పునరుద్ధరణకు ప్రభావితులవుతున్నారు. వేదికమీద దండలు మార్పించి, వేదిక వెనక తాళి కట్టేస్తున్నారు. సాధారణ ప్రజల ముందు నిజాయితీ ప్రశ్నార్థకమవుతున్నది. పెండ్లి, పెండ్లిరోజు, పుట్టినరోజు తదితర సందర్భాలలో ఆడంబరాల మోతాదు అవధులు దాటుతున్నది. ఉద్యమ జీవితం ప్రారంభంలో తనను 'రెడ్డీ' అని పిలిచేవారని పిఎస్ చెప్పారు. కాలక్రమంలో 'రెడ్డి' తోక కత్తిరించుకున్నారాయన. ఇప్పుడు సుందరరామిరెడ్డి అంటే ఎవరికి తెలుసు? 'సుందరయ్య' ముద్ర చిరస్థాయిగా నిలిచింది. సామాజిక రంగంలో పోరాట సందేశం ఇతరులకు తప్ప, తన కుటుంబానికి వర్తించదన్నట్టు వ్యవహరించే కాలం నుంచి మనం వెనుదిరిగి చూస్తున్నాం. సుందరయ్య పోరాటం తన కుటుంబం నుంచీ, బంధుమిత్రుల నుంచే మొదలు పెట్టారు. కులం గుర్తింపు కత్తిరించుకోవటంతో ఆగలేదు. కుల వివక్ష మీద అమ్మతోనే ఘర్షణకు శ్రీకారం చుట్టారు. మహిళల పట్ల వివక్షను ఇంట్లోనే ప్రశ్నించారు. సహపంక్తి భోజనాలకు హరిజనులను కూడా పిలిచి (అప్పట్లో దళితులను హరిజనులు అనేవారు) కులకట్టుబాట్ల మీద తిరుగుబాటు చేశారు. కుల బంధనాలను బద్దలు కొట్టవల్సిన సమయంలో 'కులాల హక్కులూ, కుల బలాల నిష్పత్తిలో వాటాల' డిమాండు ముందుకొస్తున్నాయి. శ్రామికుల మధ్య కులాల పేరుతో విభజన సృష్టించే ఆధునిక పెట్టుబడిదారీ వర్గం ఎత్తుగడల ప్రభావం వామపక్ష శ్రేణులను కూడా వదలటం లేదు. ప్రజాస్వామ్యం పేరుతో ఈ నినాదాలు చేస్తున్నవారు సోషలిజం సాధనకు ఇవి ఆటంకాలన్న విషయం గమనించలేకపోతున్నారు. పార్టీ జెండాలు, కండువాలు కలగాపులగమౌ తున్న కాలమిది. కమ్యూనిస్టు పార్టీకి, బూర్జువా పార్టీకి మధ్య స్పష్టమైన విభజన రేఖ గీసి, ఎర్రజెండా విశిష్టత కాపాడిన నేత సుందరయ్య. సంస్కరణవాదం పార్లమెంటరీ ధోరణుల మీద ఆయన చేసిన తిరుగుబాటు ఫలితమే కదా నేటి సీపీఐ(ఎం). విప్లవ పార్టీ నిర్మించాలన్న లక్ష్యంతో ఆనాటి నేతలు వేసిన అడుగుల ఫలితమే కదా! చేసిన బాసలు గుర్తొచ్చే కాలం! పార్టీ ఫిరాయింపులు కమ్యూనిస్టు సమూహం నుంచి కూడా జరుగుతాయని పీఎస్ ఊహించి ఉండరు. జెండాల రంగులతో నిమిత్తం లేని పదవీ వ్యామోహం, పదవుల




కోసం ఆరాటం, సంపాదన మార్గాల కాలం కూడా ఒకటి ఉంటుందని ఆయన అనుకున్నారో లేదో తెలియదు. అట్లా ఉండకూడదన్న నిబద్ధత చాటిన నేత. ఓటు, పదవి కూడా సరుకుగా మారాయి. సంపాదన మార్గాలైనాయి. పెట్టుబడిదారీ విధానం ఫలితమిది. ఇందుకు భిన్నంగా ఒక కమ్యూనిస్టుకు, ఓటు ఒక ఆయుధం. పదవి ఒక సాధనం. ఇదొక రాజకీయ పోరాటం. పెట్టుబడికీ, పెట్టుబడి మీద పోరాటానికీ గీత చెదిరితే ప్రజలకు ప్రత్యామ్నాయం కనిపించదు. ప్రత్యామ్నాయం చూపా లన్నది సుందరయ్య బాట! కార్యకర్తల పట్ల కమ్యూనిస్టు దృక్పథానికీ, బూర్జువా దృక్పథానికీ పొంతన లేదు. బూర్జువాపార్టీల నాయకులకు స్వాగత బ్యానర్లు కట్టేవారు, ఫ్లెక్సీ బోర్డులు పెట్టేవారు, సోషల్ మీడియాలో ప్రమోట్ చేసేవారు, దాడులకు ఉపయోగపడే గ్యాంగులే కార్యకర్తలు. అన్నీ వ్యక్తికోసం, దోపిడీవర్గం కోసమే. వీరి నిర్వహణ ఖర్చులు కూడా నాయకులే భరిస్తారు. లేదా వసూళ్లు చేసుకుని దండుకోమంటారు. నాయకులు ఎక్కడికి పోయినా ఒక కాన్వారు, భజనబృందం కావాలి. 'గన్‌మెన్' హోదాకు చిహ్నంగా మారింది. వీటన్నింటికీ భిన్నమైన కమ్యూనిస్టు నమూనా ప్రదర్శించిన జననేత సుందరయ్య. సైకిల్ మీద పార్లమెంటుకు పోయిన ప్రజా ప్రతినిధి. ఆయన కారు కూడా వాడారు. వాహనం హోదాకు చిహ్నం కారాదు. ఉద్యమావసరంగా ఉండాలన్నదే ఆయన అభిప్రాయం. పార్టీ కోసం, ఉద్యమం కోసం ఆస్తిని కరిగిం చటమే తప్ప పోగేయటం, అనుభవించటం తెలియని కార్మికవర్గ సంస్కృతికి ప్రతినిధి సుందరయ్య. ఒకప్పుడు హైదరా బాదులో ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి శాసనసభకు బస్సులో వెళ్లిన శాసనసభ్యులు ఇప్పుడు కారు దిగగలిగే పరిస్థితి లేదు. పైగా విలాసవంతమైన కార్లు వాడుతున్నారు. ఆటోలో సచివాలయానికి పోయిన సున్నం రాజయ్యను పోలీసులు కూడా శాసనసభ్యుడంటే నమ్మలేదు. ఓట్లకోసం డబ్బులు పంచే ఈ రోజుల్లో 'కోటి' కి లొంగని కుంజా బొజ్జి, వీరి దృష్టిలో అమాయకుడు. అందుకే ఆయన సుందరయ్య విలువలకు వారసుడే విరాళాల కోసం 'పద్దులు' కాదు, ప్రజలమీద ఆధారపడాలన్నారు. వ్యక్తిగత భేషజాలు లేవు. పదవుల కోసం ఆరాటం, అలకలు, తప్పటడుగులు లేవు. నచ్చని నిర్ణయాన్ని కూడా మరింత పట్టుదలతో అమలు చేయటం ఆయన ప్రత్యేకత. నిరంతరం ప్రజల మీద, ప్రజాఉద్యమం, పార్టీ నిర్మాణం మీదనే ధ్యాస. అందుకే బూర్జువా, భూస్వామ్య పార్టీల విష సంస్కృతి ప్రభావం వెంటాడుతున్న నేటి పరిస్థితుల్లో సుందరయ్య అమలు చేసి చూపిన విలువల అవసరం పెరిగింది. మధురై మహాసభ కీలక రంగాలలో కృషి, మాస్‌లైన్, వర్గ పోరాటం, శాఖల పని విధానం, కార్యకర్తల సామర్థ్యం గురించి నొక్కి చెప్పింది. అంటే సుందరయ్యను మరొకసారి ముందుకు తేవటమే కదా! వీటన్నింటికీ నిజమైన ప్రతినిధి ఆయనే కదా! ఇప్పుడు సంఘటిత, అసంఘటిత రంగాలన్న తేడా లేదు. పెద్ద ఎత్తున వలస కార్మికుల శ్రమ దోపిడీ సాగుతున్నది. వీరిని సంఘటితం చేయటం సమస్యగా మారిన స్థితిలో మళ్లీ సుందరయ్య గుర్తుకొస్తున్నారు. జైలుజీవితంలో హిందీ, ఉర్దూ నేర్చుకున్నానని ఆయన ఆత్మకథలో చెప్పారు. అప్పటికే ఆయనకు సంస్కృతంలో కూడా ప్రవేశం ఉన్నది. ప్రేమ్‌చంద్ నవల ఉర్దూలోనే చదివానన్నారాయన. కుల బలాల నిష్పత్తిలో వాటాల' డిమాండు ముందుకొస్తున్నాయి. శ్రామికుల మధ్య కులాల పేరుతో విభజన సృష్టించే ఆధునిక పెట్టుబడిదారీ వర్గం ఎత్తుగడల ప్రభావం వామపక్ష శ్రేణులను కూడా వదలటం లేదు. ప్రజాస్వామ్యం పేరుతో ఈ నినాదాలు చేస్తున్నవారు సోషలిజం సాధనకు ఇవి ఆటంకాలన్న విషయం గమనించలేకపోతున్నారు. పార్టీ జెండాలు, కండువాలు కలగాపులగమౌ తున్న కాలమిది. కమ్యూనిస్టు పార్టీకి, బూర్జువా పార్టీకి మధ్య స్పష్టమైన విభజన రేఖ గీసి, ఎర్రజెండా విశిష్టత కాపాడిన నేత సుందరయ్య. సంస్కరణవాదం పార్లమెంటరీ ధోరణుల మీద ఆయన చేసిన తిరుగుబాటు ఫలితమే కదా నేటి సీపీఐ(ఎం). విప్లవ పార్టీ నిర్మించాలన్న లక్ష్యంతో ఆనాటి నేతలు వేసిన అడుగుల ఫలితమే కదా! చేసిన బాసలు గుర్తొచ్చే కాలం! పార్టీ ఫిరాయింపులు కమ్యూనిస్టు సమూహం నుంచి కూడా జరుగుతాయని పీఎస్ ఊహించి ఉండరు. జెండాల బలమైన ఉద్యమ కేంద్రాలు బలహీన ప్రాంతాలకు అండగా నిలవాలని ఆయన నిశ్చితాభిప్రాయం. డెబ్బయ్యవ దశకంలోనే మతోన్మాద ప్రమాదాన్ని పసిగట్టారు. అలాంటి సంస్థలతో అణువంత సంబంధం కూడా ప్రమాదకరమే అన్నారు. పాఠశాల జీవితం నుంచే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో దూకిన సుందరయ్యను తుదిశ్వాస వరకూ కార్మికవర్గ దృక్పథమే నడిపింది. అదే ఆయన ప్రత్యేకత. ఇప్పుడు ఆలోచించాలి. సుందరయ్య నెలకొల్పిన విలువలు గత కాలపు స్మృతులు కాదు. నేటి అవసరం. కాలం మారింది నిజమే! మారిందేమిటి? మారాల్సిందేమిటి? ఇది కమ్యూ నిస్టు ఉద్యమం ముందున్న సవాలు. అందుకే 'సుందరయ్య'ల అవసరం పెరిగింది.

# సీఈసీపై కేంద్రపెత్తనం–సుప్రీం అభ్యంతరం

సర్ తొలగింపులు, ఈవీఎంలు, ఓట్ల లెక్కల్లో తికమకలూ ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీశాయని బీజేపీయేతర పార్టీలే గాక స్వతంత్ర పరిశీలకులు, మాజీ ఎన్నికల కమిషన్ అధికారులు కూడా అంగీకరిస్తున్న పరిస్థితి. ఇటీవలే ముగిసిన అయిదు రాష్ట్రాల ఎన్నికలతో ఇది పరాకాష్టకు చేరింది. మిగిలిన వారంతా ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుంటే బీజేపీ ఎన్నికల సంఘంతో పొత్తు పెట్టుకుందని ఒక సరదా రాజకీయ వ్యాఖ్య మీడియాలో కనిపించింది. ఇక పార్లమెంటులో నైతే ప్రధాన ఎన్నికల కమిషనర్ అభిశంసన తీర్మానమే ప్రతిపాదించబడింది. ఎన్నికల ప్రక్రియ ప్రక్షాళన పేరుతో సర్‌పై జరిగిన చర్చలోనూ ఎన్నికల కమిషన్ పాత్ర పదే పదే విమర్శకు గురైంది. తాజా ఎన్నికలలో సర్ తొలగింపుల వల్లనే ఓడిపోయామం టున్నవారి పిటిషన్లను విచారించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ సూత్రప్రాయంగా అంగీకరించారు కూడా. 2024 నుంచి ఇప్పటి వరకూ గత మూడేళ్లలో ఈ అంశం కోర్టు ఎదుట అనేక రూపాల్లో వస్తూనే వుంది. సరిగ్గా ఇలాంటి తరుణంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ)తో పాటు కమిషనర్ల నియామక ప్రక్రియ కూడా అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరుగుతుండడం ఆసక్తికరమే గాక అనివార్య పరిణామం కూడా.దానిపై ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు మరింత కనువిప్పుగా వున్నాయి. ఎట్టి పరిస్తితులలోనూ ఎన్నికల వ్యవస్థ(సంఘం)పాలక పక్షానికి లోబడివుండే పరిస్థితి మంచిది కాదని జస్టిస్ దీపాంకర్ దత్తా ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వివిధ కమిటీల సిఫార్సులు రాజ్యాంగంలో 324(2) అధికరణం సీఈసీని, ఈసీల నియామకాన్ని నిర్దేశిస్తున్నది. ప్రధాని సిఫార్సుపై రాష్ట్రపతి వారిని నియమిస్తారని ఈ అధికరణం చెబుతుంది. అయితే రాజ్యాంగం మౌలికంగానైతే పార్లమెంటు ఈ నియామకాలు జరపాలని నిర్దేశించింది, ఆచరణలో అది మంత్రివర్గ నిర్ణయంగా మారింది. ఎన్నికల కమిషనర్లపై ఒత్తిడి చేస్తున్నారనే కారణంగా వివిధ కమిటీలు కమిషన్లు రకరకాల మెరుగుదలకు సిపార్సులు చేశాయి. 1972లో పశ్చిమబెంగాల్‌లో సీపీఐ(ఎం)ను అడ్డుకోవడం కోసం అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం కేంద్ర బలగాలను దింపి ఎన్నికలను బూటకంగా మార్చివేసిన తర్వాత ఈ విషయంలో మరింత విమర్శ పెరిగింది. 1975లో జయప్రకాశ్ నారాయణ్ నియమించిన అనధికార తార్కుండే కమిటీ సీఈసీ నియామకంపై కొన్ని కీలక సిఫార్సులు చేసింది. 1990లో విపి సింగ్ ప్రభుత్వం హయాంలో నియమించబడిన గోస్వామి కమిటీ కూడా ముగ్గురితో ఎంపిక కమిటీ వుండాలనే చెప్పింది. సాహసోపేతంగా వ్యవహరించి అనేక మార్పులకు కారణమైనాడని అదేపనిగా ప్రశంసలు అందుకునే మాజీ సిఇసి టిఎన్ శేషన్ ఏకపక్ష దోరణులను నివారించడం కోసం మొదటిసారిగా 1991లోనే మరో ఇద్దరు కమిషనర్లను జోడించడం జరిగింది. వారి నియామకాన్ని కూడా శేషన్ గుర్తించడానికి నిరాకరిస్తే సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని సరిదిద్దాల్సి వచ్చింది. ఇది గత చరిత్ర. కాకపోతే ఆ బిల్లులో ఒక లోపమేమంటే నియామక ప్రక్రియకు సంబంధించి నిర్దిష్టమైన నిర్దేశం లేదు. దాంతో రాష్ట్రపతి నియమించే పద్ధతి కొనసాగుతూ వస్తున్నది. ఈ నేపథ్యంలోనే 2002, 2007లలో నియమితమైన వివిధ పాలనా సంస్కరణల కమిటీలు సీజేఐ కాకుండా లోక్‌సభ రాజ్యసభల సభాపతులో ఉపసభాపతులో వుండాలన్నాయి. ఈ సిఫార్సులన్నీ కూడా కేంద్రం ఇష్టానుసారం సీఈసీని నియమించి అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా అడ్డుకోవడానికి విస్తృత ప్రాతిపదిక కల్పించడం కోసమే వచ్చాయి. 2015లో జాతీయ లా కమిషన్ తార్కుండే గోస్వామి కమిటీలు చెప్పినట్టే సీఈసీ ఎంపిక కోసం ప్రధాని ప్రతిపక్ష నాయకుడు, ప్రధాన న్యాయమూర్తిలతో కమిటీ వుండాలని చెప్పింది. విధేయ కమిషనర్లు.. మోడీ ప్రభుత్వ హయాంలో మిగిలిన వ్యవస్థలలాగే ఎన్నికల సంఘానికీ గ్రహణం పట్టింది. పదవీ విరమణ చేయబోయే అనుకూల అధికారులకు వీఆర్ఎస్ ఇప్పించి ఇక్కడ నియమించడం రివాజుగా మారింది. తన ముందు దాఖలైన పిటిషన్లను విచారించే క్రమంలో దీన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. 2023లో అనూప్ బనర్‌లాల్ వర్సెస్ కేంద్రం కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ ఈ నియామకం ఎలా జరగాలో పార్లమెంటు నిర్దిష్టంగా నిర్ణయించేవరకూ ప్రధాని,



ప్రతిపక్ష నాయకుడు, సిజెఐలతో కూడిన కమిటీయే సీఈసీని, ఈసీలను ఎంపిక చేయాలని ఆదేశించింది. క్యాబినెట్ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పడే అన్వేషణ కమిటీ అయిదు పేర్లను ఈ త్రిసభ్య కమిటీ ముందుంచితే వారు సీఈసీని, ఈసీలను ఎంపిక చేసి రాష్ట్రపతికి సిఫార్సుకు చేయాలని చెప్పింది, ఈ విషయమై కోర్టు తుది తీర్పు ఇచ్చేలోగా పార్లమెంటు ఆదరాబాదరాగా నియామక ప్రక్రియ బిల్లు తీసుకొచ్చింది. అందులో సీజేఐ వుండాలనే సూచనను మార్చేసింది. ప్రధాని, అతి పెద్ద ప్రతిపక్ష నాయకుడు, ప్రధాని నియమించే కేంద్రమంత్రి ముగ్గురూ వుండాలని చెప్పింది. ఈ 2023 చట్టంలో అతి పెద్ద సమస్య ఏమంటే సీఈసీని, ఈసీని వారి తప్పొప్పులకు గాను ఎలాటి చర్య తీసుకునే అవకాశం లేకుండా మినహాయింపు కల్పించింది. వారిని తొలగించాలంటే జడ్జిల విషయంలో వలెనే 150 మంది ఎంపిలు సంతకం చేసి ఆభిశంసన తీర్మానం ఆమోదింపచేసుకోవలసి వుంటుంది. దాంతో నియామకంపైనా తర్వాత వారి నిర్వాకాలపైనా కూడా ఎవరికీ ఎలాటి అదుపు లేకుండా పోయింది. 2024 ఎన్నికలలో ఈవీఎంల వినియోగం, ఓటింతు వేళల నమోదు, భద్రపర్చడం, లెక్కింపులో సమస్యలు దేనికీ సమాధానం లేకుండా పోయింది. ఎందుకంటే పార్లమెంటు ఒక చట్టం చేశాక కోర్టు కాదంటే తప్ప అదే అమలవుతుంటుంది. సీఈసీ నియామకం అయితే చట్టం తీరు సుప్రీం కోర్టు చెప్పిన స్ఫూర్తికి విరుద్ధంగా వుందని కోర్టులో సవాలు చేసినా విచారణ సాగుతూ వచ్చింది. ఈ లోగానే ఈసీలో ఖాళీలు వచ్చాయంటూ 2024 మార్చిలో అప్పుడే పదవీ విరమణ చేసిన గ్యానేష్ కుమార్‌ను, డా.వీవేక్ జోషీని కమిషనర్లుగా తీసుకున్నారు. కొన్నాళ్లలోనే సీఈసీ పదవీ కాలం ముగియడంతో గ్యానేష్ కుమార్‌కు ఆ పదవి దక్కింది. ఆ తరుణంలోనే జరుగుతున్న లొసుగులను ఎత్తిచూపిన అశోక్ లావాసా అనే ఎన్నికల కమిషనర్ రాజీనామా చేసి బయిటకు వచ్చేయడంతో ఆ ఖాళీని కూడా భరితీ చేశారు.తర్వాత జరిగిన పరిణామాలు చూస్తున్నవే. జస్టిస్ దీపాంకర్ వ్యాఖ్యలు.. ఈ పూర్వరంగంలోన మే 15వ తేదీన సుప్రీం కోర్టు విచారణలో జస్టిస్ దీపాంకర్ దత్తా వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వ పెత్తనంలో వుండకూడదని ఆయనన్నారు. 1950 నుంచి సుప్రీం కోర్టు ఇచ్చిన వివిధ తీర్పులను పరిశీలిస్తే రాజ్యాంగ మౌలిక స్ఫూర్తి ప్రకారం ఎన్నికలు న్యాయంగా స్వేచ్ఛగా జరగాలి. ఈసీ స్వతంత్రంగా వుంటనేఅది సాధ్యపడుతుందని తీర్పులన్నీ చెబుతూ వస్తున్నాయి. త్రిసభ్య కమిటీలో మీరు ప్రదాని ఎంపిక చేసిన కేంద్రమంత్రిని నియమిస్తే ఫలితం ఏమిటి? ఆయన ఆ బృందంలోనే సభ్యుడై వుంటారు కదా? మొత్తం 300 మంది ఎంపిలలో 25మందిని మంత్రులుగా ప్రధాని తీసుకుంటారు. మళ్లీ అందులో ఒకరిని తెచ్చి ఇక్కడ పెడతామంటారు. ఆ మంత్రి ప్రధాని మాట కాదనే ప్రసక్తి వుంటుందా? ఇక ప్రతిపక్ష నేత పాత్ర ఏమిటి? ప్రభుత్వం తరపు వారు ఇద్దరైతే ఇక ప్రతిపక్ష నేత మాట ఎలా చెల్లుతుంది? ఎప్పుడూ ఎంపిక కమిటీలో 2–1 నిష్పత్తి వుంటే నిష్పాక్షికంగా నియామకం ఎలా సాధ్యం? ఈవిధంగా ఎన్నికల సంఘం స్వతంత్రతను అడ్డుకోవడమేంటి? అని న్యాయమూర్తి ప్రశ్నించారు.

# ఛాతీలో మంట వేధిస్తుందా? అయితే ఇలా చేయండి



ఏం తిన్నా ఛాతీలో మంట వేధిస్తుంటే దాన్ని అసిడిటీగానే పరిగణించాలి. అయితే ఈ సమస్యను అధిగమించగలిగే యోగాసనాలు ఉన్నాయి. అవేంటంటే..ఏం తిన్నా ఛాతీలో మంట వేధిస్తుంటే దాన్ని అసిడిటీగానే పరిగణించాలి. అయితే ఈ సమస్యను అధిగమించగలిగే యోగాసనాలు ఉన్నాయి. అవేంటంటే.. మార్జారియాసనం వెన్ను, పొత్తికడుపు మీద ప్రభావం చూపించే ఆసనమిది. జీర్ణవ్యవస్థకు రక్తప్రసరణను పెంచి, జీర్ణసంబంధ అవయవాలకు ఈ ఆసనంతో వ్యాయామం దక్కుతుంది. సున్నితమైన మర్దన జరిగి జీర్ణవ్యవస్థ క్రమబద్ధమై, అసిడిటీ నుంచి విముక్తి లభిస్తుంది. ఈ ఆసనం ఎలా వేయాలంటే చేతులు, మోకాళ్ల మీద బల్ల ఆకారంలో నేల మీద కూర్చోవాలి. ఈ భంగిమలో మోకాళ్లు అరడుగు దూరంలో, చేతులు నిటారుగా నేల మీద ఆనించి ఉంచాలి. ఊపిరి పీల్చుతూ, తలను నెమ్మదిగా పైకి లేపి వెనక్కి వాల్చాలి. ఇలా చేస్తూ వీపును పైకి లేపి విల్లు ఆకారంలో వంగాలి. ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, నెమ్మదిగా వెన్ను వంచుతూ, ఊపిరి వదులుతూ పూర్వ స్థితికి రావాలి. అధోముఖశవాసనం. ఆ ఆసనంలో శరీర బరువు చేతులు, కాళ్లపై పడుతుంది. ఈ ఆసనంతో పొత్తికడుపులోకి ప్రాణవాయువు వెళ్లి అసిడిటీ అదుపులోకి వస్తుంది. ఈ ఆసనం వేయడం కూడా సులువే! దీన్ని ఎలా వేయాలంటే. చేతులు, కాళ్ల ఆసరాతో శరీరాన్ని బల్ల ఆకారంలో వంచాలి. ఊపిరి వదులుతూ నడుమును పైకి లేపి, చేతులు, కాళ్లు నిటారుగా ఉంచాలి. చేతులు, భుజాలకు, కాళ్లు, తుంటికి సమాంతరంగా ఉండాలి. కాలి బొటనవేళ్లు ముందుకు ఉండాలి. ఇప్పుడు చేతులు నేల మీద బలంగా తాకిస్తూ, తలను వంచాలి. ఈ భంగిమలో చెవులు చేతులను తాకాలి. ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, మోకాళ్లను వంచి, శరీరాన్ని పూర్వ స్థితికి తీసుకురావాలి. బాలాసనం. ఈ ఆసనం శరీరానికి స్వాంతన కలిగించి, జీర్ణవ్యవస్థకు విశ్రాంతిని అందిస్తుంది. ఫలితంగా అసిడిటీ తగ్గుతుంది. ఈ ఆసనం వేసినప్పుడు జీర్ణసంబంధ అవయవాలకు మర్దన జరిగి, బలపడతాయి. ఈ ఆసనం ఎలా వేయాలంటే.... మెకాళ్ల మీద, రెండు పాదాల బొటనవేళ్లు ఒకదానికొకటి తగిలేలా కాళ్లను వెనక్కి వాల్చి కూర్చోవాలి. నడుము పైభాగాన్ని ముందుకు వంచి, పడుకోవాలి. చేతులు రెండూ ముందుకు చాపి, మోకాళ్లకు సమాంతరంగా నేల మీద ఆనించాలి.భుజాలు రెండూ కిందకు వాల్చాలి. ఈ భంగిమలో 30 సెకన్లపాటు ఉండి, నెమ్మదిగా పైకి లేవాలి.

# నార్వే జర్నలిస్టుకు చేదు అనుభవం



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నార్వే పర్యటన వేళ ఐ. నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో అనూహ్య ప్రశ్న సంధించి వార్తల్లో నిలిచిన నార్వే మహిళా జర్నలిస్టు హెల్లే లింగ్ కు చేదు అనుభవం ఎదురైంది. ఆమె సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేస్తూ మెటా షాక్ ఇచ్చింది. ఈ విషయాన్ని ఆమె కూడా ధ్రువీకరించారు. హెలె లింగ్ ట్వీట్ చేస్తూ . తన ఖాతా నిలిపివేయబడటానికి ముందు రోజంతా తన ఇన్‌స్టాను యాక్సెస్ చేయలేకపోయానని తెలిపారు. “పత్రికా స్వేచ్ఛ కోసం చెల్లించాల్సిన చిన్న మూల్యమే ఇది, కానీ ఇలాంటి అనుభవం ఇంతకు ముందెప్పుడూ ఎదురు కాలేదు,” అని ఆమె తన సస్పెన్షన్ నోటీసు స్క్రీన్ షాట్ షేర్ చేశారు. మెటా యాజమాన్యంలోని ప్లాట్‌ఫామ్స్ ద్వారా తనను సంప్రదించడానికి ప్రయత్నిస్తున్న వినియోగదారులకు, తన ఇన్‌స్టా, ఫేస్‌బుక్ ఖాతాలు రెండూ సస్పెండ్ అయ్యాయని మరో పోస్ట్‌లో లింగ్ తెలియజేశారు. తాను వీలైనంత ఎక్కువ మంది భారతీయులకు స్పందించాలనుకున్నా, కానీ ఇప్పుడు అది లేట్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కానీ తన ఖాతాలు తిరిగి యాక్టివ్ అవుతాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తన పోస్ట్‌కు ఆమె మెటాను కూడా ట్యాగ్ చేస్తూ రాశారు. కాగా, ప్రధాని మోడి పత్రికా సమావేశంలో తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదంటూ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ బాగా వైరల్ అయింది. ఆమె ఫాలోవర్లు కూడా పెరిగారు. దీనిపై బిజెపి శ్రేణులు లింగ్‌పై విరుచుకుపడగా, పలువురు నెటిజన్లు విభిన్నంగా స్పందించారు.

# ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలు నిలిపివేయాలి



ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలు నిలిపి వేయాలని మందుల షాపుల యజ మానులు కోరారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా దుకాణాల యజమానులు మందుల షాపులు మూతవేసి నిరసన తెలిపారు. ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలు నిలిపివేయాలి. రాజాం రూరల్: ర్యాలీ చేస్తున్న మందులషాపుల యజమానులు : ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలు నిలిపి వేయాలని మందుల షాపుల యజ మానులు కోరారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా దుకాణాల యజమానులు మందుల షాపులు మూతవేసి నిరసన తెలిపారు. పట్టణంలో బుధవారం మందుల షాపులు మూసివేశారు. అనంతరం నల్లబ్యాడ్జిలతో నిరసన తెలియజేసి తహసీల్దార్ కార్యా లయంలో సీనియర్ అసిస్టెంట్ గౌరునాయుడుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో అమ్మకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిల బారత కెమిస్టుల సమాఖ్య నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పీవీరమణారావు, పూసర్ల ఉమామహేశ్వరరావు, కేఎఎస్ గుప్తా పాల్గొన్నారు. ఎస్.కోట, వేపాడ, ఎల్.కోట మండలాలకు చెందిన మందుల షాపుల యజమానులు బుధవారం బంద్‌చేశారు. ఈ మేరకు యూనియన్ నాయకులు తహసీల్దార్ జె.రాములమ్మకు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని అంబేడ్కర్ జంక్షన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ చేశారు. అనంతరం రాజాం తహసీల్దార్ రాజశేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో శ్రీధర్, గిరిరాజు, సమస్యలను పరిష్కరించాలని డీటీ మధుకు బుధవారం వినతి పత్రం అం దించారు. కార్యక్రమంలో విజయనగరం జిల్లా కెమిస్టులు అండ్ డ్రగ్‌స్టుల అసోసి యేషన్ కార్యవర్గ సభ్యుడు అక్కరపోతు సత్యన్నారాయణ పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో భూమి సారవంతం



ప్రకృతి వ్యవసాయం సాగు పుడమికి బలమని, పీఎండీఎస్ వ్యవసాయం ద్వారా భూమి సారవంతం అవుతుం దని కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి రైతులకు సూచించారు. పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ సిరి, ఎమ్మెల్యే గౌరు చరిత చిన్నటేకూరులో పర్యటించిన కలెక్టర్, ఎమ్మెల్యే గౌరు చరిత. ప్రకృతి వ్యవసాయం సాగు పుడమికి బలమని, పీఎండీఎస్ వ్యవసాయం ద్వారా భూమి సారవంతం అవుతుం దని కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి రైతులకు సూచించారు. బుధవారం కల్లూరు మండలం చిన్నటేకూరులో పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితతో కలిసి కలెక్టర్ పర్యటించి పీఎండీఎస్ విధానం ద్వారా సాగు చేస్తున్న పంటలను పరిశీలిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్షాధార వ్యవసాయానికి పీఎండీఎస్ విధా నం ఒక వరమని, రైతులకు అధిక లాభాలు సాధ్యమని అన్నారు. అనం తరం రైతులు ఆంజనేయులు, రామదాసు, రామేశ్వరమ్మ పొలాలను పరిశీ లించారు. ఈపద్ధతిలో నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి రసాయనిక ఎరువుల అవసరం లేకుండానే భూమి సారవంతంగా మారి అధిక దిగు బడులు సాధించవచ్చన్నారు. జిల్లాలో లక్ష ఎకరాల్లో పీఎండీఎస్ విధానం ద్వారా వ్యవసాయం సాగే లక్ష్యమని, మల్లెపంట విస్తీర్ణం పెంపునకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితతో కలిసి కలెక్టర్ రైతు మోహన పొలంలో పీఎండీఎస్ విత్తనాలను చల్లి రైతుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఒకే రకమైన పంట కాకుండా మిశ్రమ రకాల పంటలైన పండ్లు, పూలతోటలను సాగు చేయాలన్నారు. ఏపీఎంఐపీ ద్వారా స్ప్రింకర్లు 50 శాతం, డ్రిప్ 90శాతం సబ్సిడీ ఉందని రైతులు ఈఅవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. డీహెచఓ రాధాకృష్ణారెడ్డి, డీపీఎం మాధురి, వ్యవసాయ అధికారి విష్ణువర్ధన రెడ్డి, తహసీల్దారు కె.ఆంజ నేయులు రైతులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com